VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

నంపుటి 7 • విజయవాడ బుధవారం శ్రావణం 8-1880 [జూలై 30-1958] • సంచిక 130

తూర్పు జర్మనీ - భారతదేశాలమధ్య ఇతోధిక వర్తకావకాశాలు

బెర్లిన్, జూలై 28

భారత వర్తక పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర తూర్పుజర్మనీ వాణిజ్యమంత్రి హెర్ హెయిన్‌రిచ్‌తో ఉభయదేశాల మధ్య దీర్ఘకాల వర్తకపునరుద్ధరణకు సంబంధించిన విషయాలగురించి నేడు దీర్ఘసంభాషణలు జరిపారు. సంభాషణల ఫలితంగా వర్తకాభివృద్ధి గురించి వీరిద్దరి అభిప్రాయం ఒకటేనట్లు తెలుస్తోంది.

జోర్డాన్‌లో బ్రిటిషు సైనిక జోక్యానికి జపాన్ నిరసన

టోకియో, జూలై 29

జోర్డాన్‌లో బ్రిటిషు సైనిక జోక్యానికి జపాను ఈవేళ తన నిరసనను వ్యక్తం చేసింది.

కేరళలో ప్రస్తుత పరిస్థితిని గురించి కూలంకష విచారణ

జరిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

శాంతిభద్రతలను కాపాడటంలో సహకరించ వలసిందిగా ప్రతిపక్షాలకు మరొకసారి విజ్ఞప్తి

తిరువేంద్రం, జూలై 28

రాష్ట్రంలోని ప్రస్తుత అలజడి అంతటిని గురించీ — దాని పుట్టుపూర్వోత్తరాలు, ఆందోళన జరుపుతున్నవారు అనుసరిస్తూన్న పోరాటపద్ధతులు, వెనుకనుండి ఈ ఆందోళనను ప్రోత్సహిస్తూన్న శక్తులు, ఆస్తులకూ మనుషులకూ కలిగిన నష్టాలు, ఈ పరిస్థితి నెదుర్కోడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు, తదితర అంశాలు — వీటన్నిటిని గురించీ నిష్పాక్షిక విచారణను జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది"ని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యమ్. శంకరన్‌నంబూద్రిపాద్ నేడొక అధికారప్రకటనలో తెలిపారు.

శ్రీ నంబూద్రిపాద్ తన ప్రకటనలో ఇలా అన్నారు:

"రాష్ట్రంలో కొన్నిప్రాంతాల్లో కొంతమంది విద్యార్థులూ, ఇతరులూ పాల్గొన్న అలజడి దౌర్జన్య చర్యలుగానూ, కవ్వింపుచర్యలుగానూ తూలాంది, ఆవాంఛనీయమైన ఘటనలకు దారితీసింది. ఈ పరిస్థితి ప్రభుత్వానికి చాల ఆందోళన కలిగిస్తుంది.

"ఉద్రిక్తతను తొలగించి, మామూలు పరిస్థితులను నెలకొల్పడమంలో కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా రాష్ట్రకాంగ్రెసు, ప్రభుత్వానికితోడ్పడే బదులు, ప్రస్తుత ఆందోళనను ప్రోత్సహించి, న్యాయకత్వం వహించేందుకు కాబోలుంగా ప్రయత్నిస్తున్నాయి. ఇది చాలా దారుణం.

అలజడి మొదలైనప్పటినుంచీకూడా కొన్ని రాజకీయ పార్టీలు ఉన్నకొద్దీ అభిప్రాయాన్ని ఇది ధృవపరుస్తూంది.

అందరి విధి

"పరిస్థితిని వెంటనే కాపుపరచేందుకు చేయగలిగినదంతా చేయవలసిన విధి నేడు కేరళలో ప్రతి ఒక్కరిమీదా — ప్రభుత్వంమీదా, రాజకీయ పార్టీలమీదా, ఇతరసంస్థల మీదా, వ్యక్తులమీదా, ఉన్నదనేది ప్రత్యక్షం.

"విద్యార్థులలో అధిక సంఖ్యాకులు యీ ఆందోళనలో చేరలేదు. అంతేకాదు, ప్రముఖవ్యక్తులు, విద్యాశాఖలు, కర్చి అధికారులు, న్యాయవాదులు, తదితరులు కూడా యీదౌర్జన్యాలను, కవ్వింపుచర్యలను, ఖండించారు. అందుకు ప్రభుత్వం చాల సంతోషిస్తుంది, కృతజ్ఞత తెలుపుతుంది.

ప్రజలకు హామీ

"రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకూ, ఇతర మిత్రులకూ మళ్ళీ మళ్ళీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితిని బాగుపరచేందుకు దోహదకరమైన, నిర్మాణాత్మక వైఖరిని అవలంబించవలసిందిగా వారిని అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రమంత్రివర్గి సభ్యులం సర్వశక్తులతోనూ కృషి చేస్తూనేఉన్నాము. ఇకముందుకూడా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాను.

"రాష్ట్రంలో విషాదగ్రస్తమయిన సమస్యల నన్నిటిని కలిపికట్టి, ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము పాల్గొనదలచుకొన్న రాజకీయ పోరాటంలోవాటినికూడా ఒక భాగంగా చేయడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. అయినప్పటికీ, ప్రతిఒక్క సమస్యనుగురించీ, దాని నిజస్వభావాన్ని గ్రహించడానికాతీసుకొని దానికి సంబంధించినవారితో చర్చించి సంతృప్తికరమైన పరిష్కారాన్ని కనుగొనడానికి మేమెప్పుడూ సిద్ధమే. ఈ విషయాన్ని నేను పదే పదే, స్పష్టంగా తెలిపాను.

"ప్రతిపక్ష మిత్రులు సహేతుకమైన వైఖరిని అవలంబించి, వివాదగ్రస్తమైన సమస్యలను గురించి వాటి మంచి చెడ్డల ప్రాతిపదికపైన చర్చించడానికీ, శాంతియుత పరిష్కారాన్ని సాధించడానికీ, తమ సంసిద్ధతను కనపరిస్తే శాంతియుత పరిష్కారానికి ఆ మరుక్షణంలోనే మార్గం సుగమం కర్తవ్యాన్ని మేము సంతోషంతో నెరవేర్చగలము.

ప్రతిపక్షాల వైఖరి

"మొత్తంమీద ప్రతిపక్షాలన్నీ, ముఖ్యంగా రాష్ట్రకాంగ్రెసుపార్టీ, ప్రస్తుతం పాల్గొంటున్న ఆవాంఛనీయ కార్యకలాపాలను వ్యతిరేకించవే వ్యతిరేకించలేదని నేను చెప్పవలసి వస్తూంది. పైపెచ్చు కాంగ్రెసు నాయకుల్లో కొందరు ఈ కార్యకలాపాలకు చురుకుగా నాయకత్వం వహిస్తున్నారుకూడా. ప్రభుత్వ కార్యాలయాలపట్లా, బస్సులు పడవలు మొదలయినవాటిపట్లా ఆటంకం కలిగిస్తూ పికెటింగు జరపడం మొదలైనవి ఇందుకు ఉదాహరణ. అనేక సందర్భాల్లో బస్సులు మొదలయినవాటికి చాల తీవ్రమైన నష్టం కలిగించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోమామూలుగా జరిగే పనులకు ఈ చర్యలవల్ల అవాంతరాలు కలిగాయి.

నెహ్రూ వాంఛించిన పరిస్థితి నెలకొనాలంటే....

"'కేరళ భారతదేశం అంతటిలోకి చాల ప్రశాంతమైన ప్రాంతం. అక్కడి ప్రజలు ఒకరి తలలను ఒకరు పగులగొట్టుకోరు. అక్కడ ప్రజలు హింసాత్మక చర్యలకు పాల్పడడం చాల దురదృష్టకరం' అని ప్రధాని నెహ్రూ నిన్న కలకత్తాలో అన్నారు. రాష్ట్రంలోని ప్రస్తుత హింసాత్మక చర్యలను తాము

(మిగతా 4 వ పేజీలో)

ఇరాక్‌లో జనవాక్య నిర్ధారణ

కొత్త ప్రధాని వివరణ

బాగ్దాద్, జూలై 28

"ఇరాక్‌లో విప్లవదళ సమాప్తమైంది. ఇక దేశంలో శాంతి, భద్రతలు నెలకొనాలి" అని కొత్తప్రధాని అబ్దుల్ కరీమ్ కాసిమ్ ఒకపత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

ఇరాక్‌లో తొలుత కొత్తరాజ్యాంగంపై జనవాక్య నిర్ధారణ జరుపుతామనీ, ఆ తరువాత జనరల్ ఎన్నికలు జరుగుతాయనీ ఆయన చెప్పారు.

ఇరాక్ దేశప్రయోజనాలను, మిగతా ప్రపంచం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, ఇరాక్‌లోని చమురు నిధులను వెలికితీసి, ఎగుమతి చేయగలమని ఆయన ఉద్ఘాటించారు.

జైలుశిక్ష అనుభవిస్తున్న పారందరికీ శిక్షాకాలాన్ని 20 వ శాతం తగ్గించామనీ, ఇలా తగ్గించినవారిలో కమ్యూనిస్టు ఖైదీలుకూడా కలరనీ, రాజకీయ ఖైదీల సమస్యను మరొకసారి పునరాలోచించగలమనీ ఆయన తెలిపారు.

బ్రిటిషు, తదితర పశ్చిమ రాజ్యాలతో ఇరాక్ రిపబ్లిక్ సత్సంబంధాలను నెలకొల్పుకోవటానికి ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు.

గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం మధ్యప్రదేశాలలో ప్రతి పంట 27.4 శాతం తగ్గిపోయింది.

'యుద్ధానికైనా సిద్ధమేకాని మా మిత్రులమేము వదలబోము'

బాగ్దాద్‌కూటమి రాజ్యాలకు అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ అభయం

లండన్, జూలై 28

బ్రిటను, టర్కీ, పర్షియా, పాకిస్తాన్ దేశాలతో మమేకంగా కొత్త రక్షణ ఒప్పందాలు కుదుర్చుకోటానికి అమెరికా ఈవేళ అంగీకరించింది అమెరికా ప్రపంచ యుద్ధానికైనా సిద్ధపడుతుందికాని, తన మిత్రులను వదలిపెట్టబోదని విదేశాంగమంత్రి డల్లెస్ నేడిక్కడ ప్రకటించారు.

బ్రిటన్, టర్కీ, పర్షియా, పాకిస్తాన్ ప్రధాన మంత్రులతో కలిసి డల్లెస్ నేడిక్కడ జారీ చేసిన సంయుక్తప్రకటనలో పై విషయాలు పేర్కొన్నారు.

దీనినిబట్టి అమెరికా బాగ్దాద్ కూటమిలో సభ్యదేశంగా చేరకపోయినా, ఆకూటమిసభ్యత్వబాధ్యతలన్నింటినీ స్వీకరించటానికి అంగీకరించింది.

బాగ్దాద్‌కూటమికౌన్సిల్ మొదటి రోజు సమావేశానంతరం ఈ సంయుక్తప్రకటన వెలువడింది.

బాగ్దాద్‌కూటమి స్థాపనలో ప్రముఖపాత్ర వహించిన ఇరాక్ దేశం ప్రతినిధులు లేకుండానే కూటమి కౌన్సిల్ సమావేశం నేడిక్కడ జరిగింది. కొత్తఇరాక్ ప్రభుత్వాన్ని ఈకూటమిరాజ్యాలు ఇంకా గుర్తించలేదన్న సంగతి పాఠకులకు విదితమే.

కృష్ణ నీటిమట్టం

విజయవాడ, జూలై 29

కృష్ణానది ఆనకట్ట వద్ద నీటిమట్టం 14.8 అడుగులు వున్నది. వరద ఇంకా చాలా తీసివేసే సూచనలు వున్నాయి కూడా.

లండన్, జూలై 28

బాగ్దాద్ కూటమి చర్చలలో పాల్గొన్న పిక్మెట్, అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ నేడు వాషింగ్టన్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

కేరళ ముఖ్యమంత్రి ప్రకటనకు శ్రీ కేలప్పన్ హర్షం

తిరువనంతపురం, జూలై 28

కేరళ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన కేరళలో ప్రశాంత పరిస్థితులు నెలకొల్పడానికి ఎంతో సహాయకారిగా ఉన్నదని, ఈ ప్రకటన దృష్ట్యా విద్యార్థులు, అన్ని రాజకీయ పార్టీలు రేపు తలపెట్టిన ప్రదర్శనలను విరమించవలసిందనీ కేరళ ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ కేలప్పన్ నేడు ప్రకటించారు.

శ్రీ కె. కేలప్పన్ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌తో గత రాత్రి, నేడు కేరళలో జరుగుతున్న ఆందోళనల పరిష్కారం గురించి సంభాషణలు జరిపారు.

కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. ఎ. దామోదర మీనన్ కూడా సంభాషణల కోసం ఇక్కడకు వస్తారని తెలుస్తున్నది.

శ్రీ కేలప్పన్ ముఖ్యమంత్రిని కలుసుకున్న తర్వాత ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత ఆందోళనల పరిష్కారానికిరేపుకూడా వుంటుందన్నారు.

విద్యార్థులకోర్కెల విషయంలో వారికి అంగీకారమైన ఒకపరిష్కారం కుదరడం సాధ్యమేనని శ్రీ కేలప్పన్ అన్నారు.

సీతారాంపురం మిల్లువివాదంలో జరిగిన పరిష్కారదృష్ట్యా, ముఖ్యమంత్రి ప్రకటనదృష్ట్యా ప్రభుత్వ వైఖరి సంతృప్తికరంగానే ఉందన్నారు.

రేపు జరుపదలచిన ప్రదర్శనలలో విద్యార్థులకు పోలీసులకు మధ్యగానీ, రాజకీయపార్టీల మధ్యగానీ ఏదైనా సంఘర్షణ జరిగితే అది చాలా శోచనీయమైనదిగా కలదని శ్రీ కేలప్పన్ అన్నారు. ఇందువలన పరిష్కారాలు జరగకుండా భిన్నమయ్యే పరిస్థితి ఉందన్నారు. అందుచేత రేపు (29న) తలపెట్టిన ప్రదర్శనలను మానివేయాలనీ, తన పరిష్కార యత్నాలకు ఒకరోజు వ్యవధి యివ్వవలసిందనీ శ్రీ కేలప్పన్ అన్నారు.

తాను ఎల్లప్పుడూ విద్యార్థుల శ్రేయస్సుకోరేవాడ్నేనని, వారిన్యాయమైన కోర్కెలను తప్పక బలపరుస్తానని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేయడం తన విద్యుక్తధర్మమన్నారు. తన విజ్ఞప్తిని చదరుచేయకుండా సంఘర్షణలకు ఎవరైనా దిగితే, అందుకు తన ప్రాణాన్నయినా ధారపోసి శాంతిభద్రతలను రక్షించడానికి ప్రయత్నిస్తా మన్నారు.

వరంద్రపల్లి కొట్లాట సందర్భంలో మరికొన్ని అరెస్టులు

త్రిచూర్, జూలై 28

వరంద్రపల్లి సంఘర్షణల్లో మరణించిన వారికి అంత్యక్రియలు జరిపే సందర్భంలో కాంగ్రెస్, పి. ఎస్. పి. నాయకులు ప్రత్యేకంగా వచ్చి పాల్గొన్నారు.

ఈ సంఘర్షణ సందర్భంలో ఈవేళ మరి తొమ్మిది మందిని పోలీసులు అరెస్టుచేశారనీ, వీరందరూ కమ్యూనిస్టు అభిమానులనీ తెలుస్తోంది.

'నీకంటిలో నావేలు, నానోటిలో నీవేలు'

పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి డల్లెస్ కొత్త పథకం

లండన్, జూలై 28

పశ్చిమాసియా ప్రాంతంలోని దేశాలకు ఆయుధాలు సరఫరాను అరికట్టటానికి బ్రిటను హామీ యిస్తే, లెబనాన్‌ను తటస్థదేశంగా మార్చటానికి అమెరికా అంగీకరిస్తుందనీ, అయితే టర్కీ, పర్షియా, పాకిస్తాన్ దేశాలకు మాత్రం అమెరికా ఆయుధాలు సరఫరా చేయటానికి బ్రిటను అంగీకరించాలనీ నూచించే పథకాన్ని ఒకదానిని బాగ్దాద్ కూటమి చర్చల సందర్భంలో అమెరికా విదేశాంగమంత్రి సూచించినట్లు తెలుస్తోంది.

లెబనాన్ కొత్త అధ్యక్షుడు

సర్వసేనాని ఎన్నిక కాగల సూచన

బీరూట్, జూలై 28

లెబనాన్ సర్వసేనాని జనరల్ ఫౌద్‌సాహెబ్‌ను అధ్యక్షపదవికి రేపు గురువారంనాడు జరుగుతున్న ఎన్నికలలో అభ్యర్థిగా నిలుపుతున్నారు. ఈయన అభ్యర్థిత్వాన్ని ప్రభుత్వపక్షమూ, ప్రతిపక్షాలుకూడా బలపర్చబోతున్నాయి.

పశ్చిమాసియాలో ఆంగ్లో-అమెరికన్ దురాక్రమణను మరుగుపర్చే యత్నం

శిఖరాగ్రచర్చలపై ఐక్-మాక్ వైఖరికి కృశ్చేవ్ నిరసన

మాస్కో, జూలై 28

పశ్చిమాసియాలో అమెరికా, బ్రిటనులు సాగించిన దురాక్రమణను కప్పిపుచ్చుకొనేందుకు శిఖరాగ్ర స్థాయిలో చర్చలు జరగకుండా నానారకాల అడ్డుపుల్లలువేస్తూ ఐక్, మాక్‌లు లేనిపోని కాలయాపన చేస్తున్నారని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఆరోపించారు.

అమెరికా వత్తిడికి లొంగిపోయిన బ్రిటను తాను చేసిన ప్రతిపాదనకే తర్వాత తిలోదకా లిస్తున్నదని కృశ్చేవ్ మాక్మిలన్‌కు వ్రాసిన లేఖలో వివరించారు.

పశ్చిమాసియాలో ఏర్పడిన అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల దృష్ట్యా జెనీవాలోగానీ, పారిస్‌లోగానీ, వియన్నాలోగానీ,మాస్కోలోగానీ శిఖరాగ్ర సభ జరపటం తనకు ఇష్టమేనని కృశ్చేవ్ బ్రిటను,ఫ్రాన్సు, అమెరికా అధినేతలకు వ్రాసిన లేఖలలో పేర్కొన్నారు. ఈ లేఖలను మాస్కో రేడియో నేడు ప్రసారం చేసింది.

పశ్చిమాసియా పరిస్థితి పై శిఖరాగ్ర స్థాయిలో చర్చ జరగకుండా అమెరికా, బ్రిటనులు ప్రయత్నిస్తున్నవంటూ నిశితమైనపదజాలంతో కృశ్చేవ్ వివరించారు. ఇలాంటి విధానాలు చేపట్టినవారికి చేటు తూడితీరుతుందనీ, ప్రపంచ ప్రజానీకాదు దురాక్రమణ చర్యలను సహించే స్థితిలో లేరన్న సంగతి ఆంగ్లో - అమెరికన్ రాజ్యాలు గుర్తించటం మంచిదని కృశ్చేవ్ హెచ్చరించారు.

బ్రిటను, అమెరికాలు తాము పశ్చిమాసియాలో రగిల్చిన చిచ్చును ఇతర ప్రాంతాలకు వ్యాపింపచేయ చూస్తున్నవని కృశ్చేవ్ తన లేఖల్లో పేర్కొన్నారు.

ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖలో కృశ్చేవ్ ఈ క్రింది సూటి ప్రశ్న వేశారు.

"శిఖరాగ్ర సభకు నేను సూచించిన తేది (జూలై 28) మీకు అంగీకారయోగ్యం కాదని చెప్పారు. బాగానేవుంది. అయితే మీకు అంగీకారయోగ్యమైన తేదీని మీరు సూచించలేక పోవటంలోగల అంతరార్థమేమిటి?"

పశ్చిమాసియా పరిస్థితిపై జరిగే శిఖరాగ్ర చర్చలలో భారతి ప్రధాని నెహ్రూ తప్పకుండా పాల్గొనితీరాలని కృశ్చేవ్ ఈ లేఖలో పునరుద్ఘాటించారు.

జోర్డాన్, లెబనాన్‌లలో ప్రారంభమైన దురాక్రమణను ఆపటం అమెరికాకు ఎంతయోగ్యం ఇష్టంలేనట్టుకన్పిస్తున్నది. బాగ్దాదును ముట్టడిస్తానని జోర్డాన్ రాజు హుస్సేన్ ప్రగల్భాలు పలుకుతున్నాడు. ఇరాక్‌పై దాడికి టర్కీ సిద్ధంగా వుంది. లండన్‌లో జరుగుతున్న బాగ్దాద్‌కూటమి సమావేశం అరబ్ దేశాలపై దుష్ట్రలు పన్నటానికే ఉద్దేశించబడినట్లు తోస్తున్నదని కృశ్చేవ్ తన లేఖల్లో వివరించారు.

మాక్మిలన్‌కు కృశ్చేవ్ లేఖ

పశ్చిమాసియా పరిస్థితిపైశిఖరాగ్ర సభజరిపే విషయంలో బ్రిటను జాగు చేసే ఎత్తుగడలను అవలంబిస్తున్నదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు వ్రాసినలేఖలో వివరించారు.

పశ్చిమాసియాలో ఏర్పడిన విషమ పరిస్థితులను చక్కదిద్ద గల్గిన స్తోమత భద్రతా సమితికి లేదు కనుక, శిఖరాగ్ర స్థాయిలో చర్చలు త్వరగా జరగవలసిన అవసరం వుంది. అందుచేత అయిదు రాజ్యాల అధినేతలు, భద్రతా ప్రధాన కార్యదర్శి వెంటనే సమావేశమై, పశ్చిమాసియాలో సంఘర్షణను రుదముట్టించి, సుస్థిర శాంతికి చర్యలు తీసుకోవటం అందరి విధ్యుక్తధర్మం అని కృశ్చేవ్ తన లేఖలో స్పష్టంచేశారు.

జూలై 22వ తేదీన మీరువ్రాసిన లేఖలో పేర్కొన్న ప్రతిపాదనలనుంచి మీరు ఇప్పుడు వెనకడుగు వేస్తున్నారు.ఎలాప్రతిపాదనను మీరే ధూస్థానితం చేయటానికి సిద్ధపడ్డారు. మీ దురాక్రమణను కప్పి పుచ్చుటానికి తేనెపోని అడ్డుపుల్లలు వేస్తున్నారు అని కృశ్చేవ్ మాక్మిలన్‌కు వ్రాసిన లేఖలో వివరించారు.

శిఖరాగ్ర సభకు సన్నాహాలను భద్రతా సమితి పూర్తి చేయాలంటూ వారు ఇప్పుడు చేస్తున్న సూచనను తాను అంగీకరించ జాలనని కృశ్చేవ్ తెలియజేశారు.

లెబనాన్, జోర్డాన్‌లనుంచి విదేశ సేనలు తక్షణం వైదొలగాలని సోవియట్ యూనియన్ పట్టుబట్టుతున్నదని ఆయన తెలిపారు.

ఇరాక్‌పై దాడికి ప్రారంభమైన సైనిక సన్నాహాలు తాము విస్మరించజాలమని కృశ్చేవ్ హెచ్చరించారు.

శిఖరాగ్ర సభ మాస్కోలో జరగటం మీకు ఇష్టమైతే అందుకు సన్నాహాలను తాము సంతోషపూర్వకంగా, సత్వరంగా పూర్తి చేయగలమని కృశ్చేవ్ తన లేఖలో సూచించారు. తరుకు అంగీకారయోగ్యమైన తేదీ ఏదో వెంటనే తెలియజేయాలని" కూడా కృశ్చేవ్ తన లేఖలో మాక్మిలన్‌ను కోరారు.

డిగోల్‌కు కృశ్చేవ్ లేఖ

ఫ్రాంచి ప్రధానికి వ్రాసిన లేఖలో కృశ్చేవ్ ఇలా పేర్కొన్నారు: "మీరు ఇటీవల మాకు వ్రాసిన లేఖనుబట్టి పశ్చిమాసియా పరిస్థితిపై మీరు విపరీతమైన ఆందోళన చెందుతున్నట్టు గ్రహించాను.

"కాలం మనకోసం ఆగదోయ్. సమస్య పరిష్కారం కావాలని మనం కోరుతున్నాం. అందుకు వెంటనే శిఖరాగ్రసభ జరగాలని కాంక్షిస్తున్నాం. ఈరోగా పరిస్థితి అనుక్షణం మరింత ప్రమాదభరిత మవుతోంది.

శిఖరాగ్రసభ ఎజండాలో నేనన్నాలని మీరు చేసిన సూచనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

శిఖరాగ్రసభ ఎప్పుడు జరిగితే మీకు వీలుగావుంటుందో వెంటనే తెలియజేయాలని కృశ్చేవ్ తన లేఖలో కోరారు.

(మిగతా 4 వ పేజీలో)

భారతదేశంలో యువజనోద్యమం

పాక్షిక దృక్పథాన్ని విడనాడి ప్రజాతంత్ర పద్ధతులలో నిర్మించాలని శ్రీ కృష్ణమీనన్

కలకత్తా, జూలై 28

పాక్షిక దృక్పథంతో కాకుండా, ప్రజాతంత్ర సిద్ధాంతుల మీద భారతదేశంలో యువజనోద్యమం నిర్మించబడాలని, శాంతి, ప్రజాస్వామ్యాలను సుస్థిరం చేసేందుకు దేశంలోని యువజనులంతా సమైక్యం కావాలని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న నిక్కడ ఉద్బోధించారు.

నిన్ననిక్కడ అఖిల భారత యువజనోత్సవ సంఘం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ మీనన్ వైభవంగా చెప్పారు. పెద్దవాళ్ళ పార్టీకుమ్ములాటల్లో యువకులు తలదూర్చకండి అని ఆయన అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: "చిత్తశుద్ధిని, ఆత్మ నమ్మకాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలి. గుణగణ సంపన్న పౌరులు కావాలి. ఏదైనాసరే మంచి సాధించాలనే పట్టుదల, దీక్షా అలవర్చుకోవాలి. అప్పుడే సౌభ్యతంతమైన, సంపదవంతమైన, ప్రజాతంత్ర భారతదేశాన్ని నిర్మించడానికి మీ శక్తి యుక్తుల్ని వినియోగించగల్గుతారు."

దేశంలో స్త్రీలకు అభివృద్ధి చెందాలంటే పౌర్వ ప్రణాళికలో భాగా మార్పులు చేయాలని మద్రాస్ గవర్నర్ శ్రీ మేహ్తా అన్నారు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన
అధిక శ్రావణమాసం
పూర్ణిమ రా॥ 9-27
ఉత్తరాషాఢ మ॥ 3-44

విశాలాంధ్ర

బుధవారం 30-7-58
శకమాన శ్రావణం 8-1880

జౌళి పరిశ్రమ

జౌళి పరిశ్రమలో రేషనలైజేషన్ ప్రవేశపెట్టవద్దని రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటిరోజులనుండీ కార్మిక వర్గం ఆందోళన చేస్తున్నది. ఉత్పత్తిని పెంచే పేరుతో గ్రోత్తగా మరకదుళ్ళను, మరమగ్గాలను ప్రవేశపెట్టి, ఉన్న కార్మికుల్ని కొందర్ని తగ్గిస్తారని వారు ఆందోళన చేశారు. ఈ సమస్యపై రెండేళ్ళనాడు కాన్పూరులో దీర్ఘకాలసమ్మె జరిగిన విషయం అందరికీ గుర్తుండే వుంటుంది.

పవర్ మగ్గాలను ప్రవేశపెట్టినా, జౌళిమిల్లుల ఉత్పత్తి శక్తిని మరకదుళ్ళూ మగ్గాల ద్వారా పెంచినా తమ సరుకు అమ్ముడుపోక నిరుద్యోగానికి గురౌతామని చేనేత కార్మికులు కలతచెందారు. అందుకే రేషనలైజేషన్‌కు వ్యతిరేకంగా వారూ ఆందోళన చేశారు.

కార్మిక శక్తులు యీ ఆందోళన ప్రభుత్వం చెవికి ఎక్కలేదు అధిక లాభాల వేటకు పూనుకున్న పారిశ్రామిక వేత్తలు ఆధునిక యంత్ర పరికరాలకై ఆందోళన చేస్తే ప్రభుత్వం అందుకు తలొగ్గింది. విలువైన విదేశీ మారకాన్ని భారీ పరిశ్రమలకు అవసరమయ్యే సామగ్రి కొరకు వినియోగించక, జౌళి మిల్లుల శక్తిని పెంచడానికి, గ్రోత్త మరదుళ్ళను, మరమగ్గాలను దిగుమతి చేసుకోవడానికి పారిశ్రామిక వేత్తలకు హద్దులు మీరి ప్రభుత్వం లైసెన్సులు యిచ్చింది. దానితో రేషనలైజేషన్ అనేకచోట్ల అమలుకు వచ్చింది. అనేకమంది కార్మికులు తొలగించబడ్డారు.

దేశంలో కోటాను కోట్ల జనానికి కనీస అవసరం తీర్చుకునేందుకైనా గుడ్డ లభించటం లేదు. కాని గుడ్డ మిలవుండిపోతున్నదనే సాకుతో యజమానులు జవుళి మిల్లుల్ని మూసివేస్తున్నారు. కార్మికులు నిరుద్యోగాబిలబలి అవుతున్నారు.

మిల్లుగుడ్డ, చేనేతగుడ్డా కొల్లలుగా మిలవుండి పోతున్నట్లు సత్యమా వింటున్నాం. అయినా మార్కెటుకుపోతే దేనిధరా తగ్గినట్లు కనపడదు. రు. 20 కోట్ల మేరకు మిల్లు గుడ్డపై పన్ను తగ్గించినా ఆప్రభావం కొనుగోలు దారుకి ముట్టడంలేదు. ఆ మేరకు నూలుధర తగ్గిపోవడంచేత, రిబేటు యిచ్చినా చేనేత గుడ్డ మిల్లు గుడ్డ పోటీకి తట్టుకోలేకుండా వున్నది. చేనేత పరిశ్రమకూ సంక్షోభం తప్పడం లేదు. పారిశ్రామిక వేత్తలు కృత్రిమంగా లాభాలను నిలబెట్టుకుంటున్నారు.

ఈ స్థితిలో కేంద్రప్రభుత్వం జౌళి పరిశ్రమకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు ఒక పరిశీలనా కమిటీని నియమించింది. ఆ కమిటీకృషి చేసి కొన్నిసిఫారుసులు చేసింది.

ఆ నివేదికలో రెండవప్రణాళికాకాలంలో అనుసరిస్తున్న ప్రకారం ఆర్థికాభివృద్ధి జరగటంలేదు గనుక గుడ్డవాడకం సగటున మనిషికి 17½ గజాలకు మించదు అనీ కమిటీ అభిప్రాయపడ్డది. సగటు వాడకం 18 నుండి గజాలకు పెరగాలని ద్వితీయ ప్రణాళిక లక్ష్యం. ఇప్పుడు జరిగే ఉత్పత్తికే కొనుగోలులేదు. విదేశాల్లో అమ్ముకుందామంటే అక్కడా పోటీ ఎక్కువైంది. ఎగుమతి నిరుడు కంటె యీయేడు తగ్గుతున్నట్లు లెక్కలవల్ల తెలుస్తోంది. కాబట్టి మనదేశంలోకల్లా పెద్దదైన జౌళి పరిశ్రమ చిక్కునపడుతున్నది.

ఈ సమస్యా పరిష్కారానికి కమిటీ అనేక సూచనలను చేసింది. సూచించినదే తడవుగా పన్నుల తగ్గింపు ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. మిగతా వాటిని పరిశీలిస్తున్నది.

ప్రభుత్వం యీ పరిశీలక కమిటీ సూచనలను చర్చించే సందర్భంలోనైనా మొత్తం ఆర్థిక విధానాన్ని ఎదుర్కొంటున్న సమస్యనూ, తాము అనుసరించుతున్న పద్ధతులనూ సమీక్ష చేసుకోనకపోతే ప్రయోజనం లేదు. ఆర్థిక పురోభివృద్ధి ఎంతవరకు సాగుతున్నదో గమనించకుండా కేవలం జౌళి పరిశ్రమకు సంబంధించిన విషయాలనే దృష్టిలోపెట్టుకొని పరిష్కార మార్గాలను వెతికితే సరిపోదు. ఆ మార్గాలన్నీ తాత్కాలిక ఉపశమనాలవుతాయేగాని సమస్యను మాత్రం పరిష్కరించవు.

ప్రణాళిక ఆశించిన మేరకు ఆర్థిక పురోభివృద్ధి ఎందుకు సాగటంలేదు? ప్రజల కొనుగోలుశక్తి ఎందుకు పెరగటంలేదు? ప్రభుత్వం అనుసరించే విధానాలు, పద్ధతులు, ఎంతవరకు యిందుకు తోడ్పడుతున్నాయి? ఇవన్నీ తరచి చూడవలసిన విషయాలు.

ప్రజల కొనుగోలుశక్తిని పెంచడానికి తగుచర్యలు తీసుకోవాలి.

మిల్లుయజమానుల లాభాలను పరిశీలించి, ఎంతచౌకగా గుడ్డగాని, నూలుగాని అమ్ముడానికి వీలవుతుందో నిర్ణయించాలి. ప్రభుత్వం జౌళి పరిశ్రమపై పన్నులు తగ్గించిన మేరకు ప్రజలకు ఫలితం కలిగేట్లు చూడాలి. ఆ విధంగానే ఎక్కువ గుడ్డఖర్చవుతుంది.

చేనేత పరిశ్రమలో తయారుగావలసిన గుడ్డకోటాను ఏమాత్రం తగ్గించరాదు. మిల్లులలో కొత్తగా ప్రవేశపెట్టిన మరమగ్గాలనూ, మరకదుళ్ళనూ ఆపి, ఉన్న వాటితోనే మిల్లులు వుత్పత్తి చేసేట్లు చూడాలి.

కమ్యూనిస్టుపార్టీలో ప్ర. సో. పార్టీ శాసనసభ్యుని చేరిక

లక్నో, జూలై 29

ఉత్తరప్రదేశ్ శాసనసభలోని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ద్వారకాప్రసాద్ ప్ర. సో. పార్టీకి రాజీనామా యిచ్చి, కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరారు.

ప్ర. సో. పార్టీ కులతత్వానికి, బంధుప్రీతికి, గుడ్డికమ్యూనిస్టు వ్యతిరేకతకు ఆలవాలమైపోయిందనీ, సోషలిస్టు శిబిరాలపై దుష్ప్రచారపోస్తూ, పారిశ్రామికవేత్తలు సృష్టించిన నీచాతినీచమైన నిందలు ప్రచారంచేసే వేదికగా తయారైపడనీ శ్రీ ద్వారకాప్రసాద్ జారీచేసినపత్రికాప్రకటనలో విమర్శించారు.

మా చమురుకు ఎసరు పెడితే సహించం

—బ్రిటిష్‌మంత్రి బెదరింపు

లండన్, జూలై 28

పశ్చిమాసియా ప్రాంతంనుంచి ఇంగ్లండు, తదితర పశ్చిమ యూరప్ దేశాలకు చమురు సరఫరా జరగకుండా ఎవరు విఘాతాలు కల్పించినా తాము సహించబోమని బ్రిటిషు ప్రభువుల సభలో ప్రసంగిస్తూ కామన్వెల్తు సంబంధాల మంత్రి లార్డ్ హూమ్ బెదిరించారు.

పోవియట్ యూనియన్ గానీ, నాజర్ గానీ పశ్చిమాసియానుంచి పశ్చిమ యూరపుకు చమురు సరఫరా కాకుండా అడ్డంకులు కల్పించటానికి ప్రయత్నిస్తే, బ్రిటను చచ్చినా సహించబోదని స్పష్టం చేస్తున్నానంటూ ఆయన అన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో చమురు సరఫరా ఆగిపోతే, పశ్చిమ యూరపులో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా ఆగిపోతుందని ఆయన చెప్పారు.

బ్రిటిషు ప్రభువుల సభలో విశేష వ్యవహారాలపై చర్చ ఈవేళ ప్రారంభమైంది. ఈ చర్చ సందర్భంలో ప్రభుత్వ పక్షం తరపున మాట్లాడుతూ హూమ్‌ప్రభువు పైవిధంగా బెదిరించారు.

అంతకుముందు ప్రతిపక్షం తరపున విశేష వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ లార్డ్ హెండర్సన్ ఇలా సూచించారు:

కొత్తఇరాక్ ప్రభుత్వాన్ని బ్రిటన్ వెంటనే గుర్తించాలి. ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న బాగ్దాద్ కూటమి సమావేశంలో తదనుగుణమైన నిర్ణయం చేయాలి.

ప్రస్తుత పార్లమెంటుసమావేశాలు ముగియక పూర్వమే శిఖరాగ్ర స్థాయిలో భద్రతాసమితి సమావేశానికి తేదీలు నిర్ణయించాలని లార్డు హెండర్సన్, సూచించారు.

గుర్తింపుసమస్య ప్రస్తుతానికి లేదు

ఇరాక్‌లో పరిస్థితులు ఎలా వున్నాయో యింకా తమకు పూర్తి సమాచారం అందలేదుకనుక, కొత్త ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించే సమస్య ఇప్పట్లోలేదని కామన్సు సభలో బ్రిటిషు విదేశాంగశాఖ మంత్రి అలన్‌నోబుల్ ప్రతిపక్ష సభ్యుడు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు. ఇరాక్ ప్రభుత్వాన్ని గుర్తించే విషయంలో బ్రిటను తన మిత్రులతో సంప్రతించవలసి వుందన్నారు.

భారతదేశంతో సహా అనేకదేశాలు ఇరాక్ కొత్తప్రభుత్వాన్ని గుర్తించాయనీ, అందుచేత బ్రిటనుకూడా అదే పని చేయాలనీ లేబరు సభ్యుడు జాన్ రంకిన్ చెప్పగా, అలన్ నోబుల్ ఇలా అన్నారు:

ఇరాక్‌ప్రభుత్వంలోని బాధ్యులు చేస్తున్న ప్రతి శాప్రకటనలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. అయితే కేవలం ప్రకటనలపై ఆధారపడి మనం వ్యవహరించలేము. ఆచరణలో కొత్త ప్రభుత్వం ప్రవర్తన ఎలా వుంటుందో కొంతకాలం వేచి చూడవలసి వున్నది.

శ్రీ విద్యావ్యాప్తి మద్రాసుప్రభుత్వ పథకం

మద్రాస్, జూలై 28

మద్రాసురాష్ట్రంలోని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలన్నింటిలోను బాలురతో పాటు తగినంత ఎక్కువ సంఖ్యలో బాలికలను కూడా చేర్పించడానికి మద్రాసురాష్ట్ర ప్రభుత్వం అనువైన పథకాన్నొకదాన్ని తయారుచేసింది. ఈ పథకాన్ని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ విద్యజాతీయ సమితి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయిదేశ్‌ముఖ్‌కు సమర్పించారు.

గోవా నాయకులు శ్రీమతి సుధాబాయ్‌జోషీవిడుదల

బెల్గాం, జూలై 27

గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీమతి సుధాబాయ్ జోషీని పోర్చుగీసు అధికారులు శేమరతుగా విడుదల చేశారని ఆజాద్ గోమంతక్ దళ్ కార్యాలయానికి చేరిన వర్తమానంబట్టి తెలుస్తోంది.

శ్రీమతి సుధాబాయ్ జోషీ 1955 ఏప్రిల్‌లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని, అరెస్టు అయ్యారు.

కైరోలో ఉక్కు కర్మాగారం

కైరో, జూలై 28

ఈజిప్ట్‌లో మొట్టమొదటి ఉక్కు కర్మాగారంలో ఈవేళ ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ కర్మాగారానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ప్రారంభోత్సవం జరిపారు.

పశ్చిమ జర్మనీ తోడ్పాటుతో ఈ ఉక్కు కర్మాగారం నిర్మితమైంది. దీనితో ప్రపంచంలో ఉక్కును తయారుచేసే దేశాల పట్టికలో ఐక్య అరబ్ రిపబ్లిక్ కూడా చేరింది.

ఈ ఉక్కు కర్మాగారంలో సాలీనా 2 లక్షల 35 వేల టన్నుల ఉక్కు తయారవుతుంది.

నాజర్ ప్రసంగం

నాజర్ తన ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు.

మేము కష్టదశలోఉన్న సరుయంలో మమ్ములను ఆదుకొన్న వారందరికీ సదా కృతజ్ఞులమై వుంటాం.

1953 లో డల్లెస్ నన్ను కలవకొన్నప్పుడు ఆయనకు నేనో విషయం స్పష్టంచేశాను. కాలాలంటే ఆయన ఆనాటి సమావేశం మినిట్స్‌ను మరొకసారి తిరగవేసుకోవచ్చు బాగ్దాద్ కూటమి విషయంలో సామ్రాజ్యవాదం తిరిగి అరబ్ దేశాలలో ప్రవేశించటానికి మేమెంత మాత్రం అంగీకరించబోమని ఆనాడే నేను ఆయనకు స్పష్టంచేశాను." అని నాజర్ చెప్పారు.

ఈ ఉక్కు కర్మాగారం అరబ్ దేశాల అవసరాలను కొంతవరకు తీర్చగలదని నాజర్ చెప్పారు.

ఈ ఉక్కు కర్మాగారం కైరో నివాసులలో కైరోకి 20 మైళ్ల దూరంలోవుంది.

రట్టూ మంత్రివర్గం రాజీనామా యివ్వాలి

మధ్యప్రదేశ్ సోషలిస్టు పార్టీ డిమాండ్

భోపాల్, జూలై 28

రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో తలెత్తిన కరువు పరిస్థితులను పరిష్కరించలేని రాష్ట్రపు రట్టూ మంత్రివర్గం రాజీనామా యివ్వాలని మధ్యప్రదేశ్ సోషలిస్టుపార్టీ కోరింది.

రాష్ట్ర సోషలిస్టుపార్టీ, జిల్లా యూనిట్ల కార్యకర్తల ఇక్కడ రెండురోజులుగా సమావేశ మవుతున్నారు. నిన్నజరిగిన ఆఖరిరోజుసమావేశంలో ఆమోదించబడ్డ తీర్మానంలో పైవిధంగా వుంది. ఈ తీర్మానాన్ని నేడు పత్రికలవారికి విడుదలచేశారు.

రాష్ట్రంలో ఏర్పడ్డ కరువుపరిస్థితులవల్ల సంభవించిన చావుల్ని గూర్చి ప్రభుత్వం న్యాయవిచారణజరిపించాలని రాష్ట్రంలోని ప్రతిపక్షపార్టీలన్నీ ముక్తకంఠంతో ఎలుగెత్తి చాటినా ప్రభుత్వం పట్టించుకోనందుకు ఆతీర్మానంలో విమర్శించారు.

రేవు కార్మికనాయకుల సమావేశం

ఆగస్టు 17 న

బొంబాయి, జూలై 28

నౌకా, రేవు కార్మికుల జీతాలు, కర్మికుల భద్రత విషయమై ఛాందరీ కమిటీ సిఫారుసులనుగూర్చిన ప్రభుత్వ నిర్ణయంవల్ల ఉత్పన్న మవుతున్న పరిస్థితినిగూర్చి చర్చించేందుకైనౌకా, రేవుకార్మిక సంఘాలు ఆగస్టు 17 న న్యూఢిల్లీలో సమావేశం కాబోతున్నట్లు ఆ భా. రేవు కార్మిక సమాఖ్య ప్రతినిధి నేడిక్కడచెప్పారు.

కేంద్రప్రభుత్వ నిర్ణయంమీద గత వారం నౌకా రేవుకార్మిక కార్యవర్గం వారు అసంతృప్తిని వెలిబుచ్చిన విషయం పాఠకులకు విదితమే ఈలోపున కార్మికులకు ప్రభుత్వం న్యాయం జరగకపోతే, ముందు ఏ చర్యలు తీసుకోవాలన్న విషయం చర్చించేందుకు గాను రేవు కార్మిక సమాఖ్య జాతీయ కార్యవర్గం ప్రత్యేక సమావేశాన్ని ఆగస్టులో ఏర్పాటు చేయాలని నిశ్చయించుకున్న విషయంకూడా పాఠకులకు తెలిసినదే.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేయాలని ప్రతిపక్షాల దుష్కార్యాలు

కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె. పి. గోపాలన్ విమర్శ

బొంబాయి, జూలై 28

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేయాలనే దుర్బుద్ధితో ప్రతిపక్ష పార్టీలవారు అనేక అకార్యాలకు సంసిద్ధ మవుతున్నారనీ, పోలీసు కాల్పులు జరుపవలసిన పరిస్థితులను పనిగట్టుకొని కల్పిస్తున్నారనీ కేరళ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ కె. పి. గోపాలన్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

చందనతోపు కాల్పులు చాలదూర దృష్టికరమైన సంఘటన అనీ, కేరళ ప్రతిపక్షపార్టీలు విపరీతమైన కవ్వింపు విధానాన్ని అవలంబిస్తున్నారనీ ఆయన అన్నారు.

కాల్పులు జరిగిన వెంటనే తాను ఇక్కడికి రావడం వలన విశదాలేమీ తాను చెప్పగల్గే పరిస్థితిలో లేనని ఆయన అన్నారు.

ఈవిషయంలో తమ ప్రభుత్వం కూలంకషంగా విచారణ జరిపిస్తుంటున్నారు.

అనేక రంగాలలో ప్రభుత్వం తీసుకు రాదలచుకున్న సంస్కరణలను రాష్ట్ర ప్రజలు యాథస్మంగీ బలపరుస్తూనే ఉన్నారనీ, కాని, ఈ సంస్కరణలంటే గిట్టని ధనికవర్గాలవారు మిగిలిన అభివృద్ధి నిరోధకులతో చేతులుకలిపి ప్రభుత్వాన్ని కూలతోయడానికి ప్రయత్నిస్తున్నారనీ పెల్లడించారు.

ప్రజల సంక్షేమంకోసం, పురోభివృద్ధికోసం కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదనీ, కాని ప్రతిపక్షపార్టీలు, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రజల క్షేమం గురించి ఆసలు తలపెట్టడంలేదని శ్రీ గోపాలన్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ పునర్నిర్మాణమే అందరి కర్తవ్యమని కేరళ కాంగ్రెస్ గుర్తించడం లేదన్నారు. అభివృద్ధిని సాధించడానికి ఐక్యతే అవసరమని వారు భావించడం లేదన్నారు.

అయితే రాష్ట్రంలో శాంతి భద్రతలు, శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి అవసరమైన అన్ని చర్యలను ఖచ్చితంగా తమప్రభుత్వం తీసుకుంటుందని శ్రీ గోపాలన్ స్పష్టంచేశారు.

పాత ఢిల్లీలోని ఖరీబాతీ బజార్‌లో ఒకచోట జేబీ ఉపద్రవం సందుగుండు పాసుగ్రి క్రేలగా ఆ ప్రాంతంలోవున్న మద్దుకు పోలీసు కానిస్టేబిల్స్‌కు కొడ్డిపాటి గాయాలు తగిలాయి.

కార్మిక తగాదాలకు కారణం

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు వైఖరిపై మిల్లు యజమాని విమర్శ

బొంబాయి, జూలై 28

ప్రస్తుతం తలెత్తుతున్న కార్మిక తగాయిదాలన్నీ ప్రభుత్వపార్టీ ఆధ్వర్యానవున్న జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అభిప్రాయాలను ప్రత్యక్షంగాను, పరోక్షంగాను యితరులపై రుద్దడానికి ప్రయత్నించడంవల్ల నేనని బొంబాయి మిల్లు యజమానుల సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ వి. యన్. చంద్రా వర్కర్ నేడిక్కడ చెప్పారు.

బొంబాయి ప్రభుత్వ కార్మికసంస్థ వారేర్పర్చిన "తృతీయ పంచవర్ష ప్రణాళికలో కార్మికులకుగల అవకాశాలు" అన్న సమస్యపై మాట్లాడుతూ శ్రీ చాంద్ర వార్కర్ పైవిధంగా చెప్పారు.

అధికారంలో వున్న పార్టీవారు పోటీయూనియన్‌లను సెలకొల్పి దేశంలోని ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని కంట్రోలు చేయబూనుకోవడం చాల తప్పు అని, అటువంటి ప్రయత్నంవల్ల దేశంలో ట్రేడ్‌యూనియన్ ఉద్యమాభివృద్ధి సక్రమ పథంలో సాగడానికి అవరోధం కలుగుతుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం పాలకవర్గ పార్టీయైన కాంగ్రెస్‌తన ఆధ్వర్యం కిందనున్న జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌ను బలపర్చడానికి శాయశక్తులా కృషిచేస్తుంది అయినా ప్రతిచోటా ఫలితం దక్కలేదన్నట్టు కార్మికుల్లో ఈ యూనియన్ ప్రభావం నానాటికి సన్నగిలిపోతోందని శ్రీ చాంద్ర వార్కర్ అన్నారు.

ఆయన యింకా యిలా ప్రసంగించారు.

"వాస్తవానికి జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌వారికి కార్మికుల్లో అంత పలుకుబడిలేదు. ఈ యూనియన్ నాయకులు కార్మికులపై పెత్తనం చెలాయించేందుకు ప్రభుత్వ సహకారంమీదనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఇందుకై ఆయా ప్రభుత్వాల కార్మిక మంత్రితో ఈ యూనియన్ నాయకులు సంప్రతింపులు జరుపుతూవుండడం మనం ప్రభుత్వ సచివాలయంలో రోజూ చూస్తూవుండే భాగోతమే.

"ఇటీవల అతివాద ట్రేడ్‌యూనియన్ ఆధ్వర్యంతో జరిగిన సమ్మెలను పరిశీలించినట్లయితే జాతీయ ట్రేడ్‌యూనియన్ ప్రభావం ఏ విధంగా వుడిగిపోతుందో మనం అర్థంచేసుకోవచ్చు.

ఈ విషయమై విమర్శ చేస్తున్నానంటే అర్థం ప్రభుత్వం కార్మిక చట్టాల్ని రూపొందించరాదని గాని, కార్మిక తగాయిదాలలో జోక్యం కల్పించుకొని పరిష్కరించరాదని తప్పదని ఆయన చెప్పారు.

కార్మిక సంఘాలను విచ్ఛిన్నం చేసేందుకు యజమానులు తమకు అనుకూలంగావుండే ఏ కొద్దిమంది చేతనో కొత్తసంఘాల్ని నెలకొల్పుతున్నారని, మీదుమిక్కిలి ఈ యజమానులే కార్మిక సంఘాలపై ఆధిపత్యం సంపాదించుటకు లేక అధికారంలోవున్న రాజకీయపార్టీకి పెద్ద ఎత్తున చందాలు యిస్తున్నారని విమర్శించారు.

కార్మిక తగాయిదాలను పరిష్కరించాలంటే, అందుకు సంబంధించిన వారంతా ఒకచోట సమావేశమై సంప్రదింపులద్వారా పరిష్కరించుకోడ మొక్కటే సరైన మార్గమని, యజమానులూ, కార్మికులూ ఒకరికొకరు అర్థంచేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

ఇంగ్లండులోని ఫైజల్ రాజు అస్తి

లండన్, జూలై 28

పదవీ భ్రష్టుడై, ప్రాణాలు కోల్పోయిన ఇరాక్‌రాజు ఫైజల్‌కు ఇంగ్లండులోగల ఇంటిలోని ఇనప్పెట్టెలో రు 61 లక్షల విలువచేసే ఆభరణాలు కలవని తేలింది.

లండన్‌లోని న్యాయస్థానం అనుమతితో ఈ ఇనప్పెట్టెను పగలగొట్టారు.

ఇరాక్ రాజుకు ఇంగ్లండులోగల ఆస్తుని కొత్త ఇరాక్ ప్రభుత్వానికి చెందనివ్వకుండా చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారు.

ఇరాక్‌లో బ్రిటిష్ విమాన స్థావరం

ఇరాక్ సేనల వశమైన విధం

హబ్బీనియా (ఇరాక్), జూలై 28

ఇరాక్‌లోని బ్రిటిషువిమానస్థావరమైన హబ్బీనియాను ఇరాక్ సైనికాధికారులు స్వాధీనం చేసుకొన్న ఉదంతానికి సంబంధించినవివరాలను బ్రిటిష్ సైనికదళాధిపతి ఇలాతెలిపారు:

జూలై 14 వ తేదీ ఉదయాన ఇరాక్ సైనికాధికారి కావడ్డకు వచ్చి విమాన స్థావరాన్ని తమకు వశం చేయాలని నచ్చచెప్పారు. దానిపై నేను స్థావరాన్ని ఆయనవశంచేశాను. ఈ స్థావరంలో ఎలాంటి రక్తపాతం జరగలేదు పరిస్థితులుప్రశాంతంగానే వున్నాయి" అని ఆయన తెలిపారు.

ఈ స్థావరంలో 4 వేల మంది ఇరాక్ సైనికులు కలరు.

'శాస్త్రవిజ్ఞాన రంగంలో పనిచేసే అధ్యాపకులకు ఎక్కువ జీతాలివ్వాలి'

న్యూఢిల్లీ, జూలై 28

భారత ప్రభుత్వం దేశంలోశాస్త్ర విజ్ఞానాభివృద్ధికై రూపొందించిన తీర్మానం సక్రమంగా అమలు జరగడానికి యిటీవల యిక్కడ సమావేశమైన భారత శాస్త్రవేత్తల, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల, విద్యావేత్తల సదస్సు కొన్ని సూచనలు చేసింది.

వివిధ శాస్త్ర విజ్ఞాన రంగాలలో ముఖ్యంగా శాస్త్ర పరిశోధన, బోధనారంగాలలో పనిచేసే స్త్రీలు, పురుషులకు వారివారి పాండిత్యాన్ని పట్టి వేతనాలనుకూడా పెంచాలన్నది ఆ సూచనలలో ప్రధానాంశం.

వివిధ విజ్ఞానశాస్త్ర రంగాలలో పనిచేస్తున్న అధ్యాపకుల్ని దృష్టిలో పెట్టుకునే ఈ సూచనలు చేయడం జరిగిందని ఒక పత్రికా ప్రకటనలో వుంది. మానవ శాస్త్రం, సాంఘికశాస్త్రం లాంటి తదితర రంగాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకుకూడ జీతాలు హెచ్చించాలని ఈ సదస్సు సూచించింది.

దేశం మొత్తంమీద ప్రతి విద్యాశాఖలోను అనేక జాతీయ ప్రొఫెసర్ షిప్పులుండాలని, వీరికి చెల్లే జీతాలు ప్రభుత్వ ఉన్నతోద్యోగుల (అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్) జీతాలకు సరిపడా వుండాలని కూడా శాస్త్రవేత్తల సదస్సు సూచించింది.

క్వీలన్‌లోని జీడిపప్పు ఫ్యాక్టరీ కార్మికులపై కాల్పులు జరిపించడమే కాకుండా కమ్యూనిస్టు కార్యకర్తల్ని కేరళ ప్రభుత్వాన్ని ఖండించారు.

రాజోలిబండ, కె. సి. కాల్వల నిమిత్తం రు. 3 కోట్లుసాయం

యివ్వవలసిందిగా కేంద్రానికి ఆంధ్రప్రభుత్వ అభ్యర్థన

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, జూలై 29

రాజోలిబండ ప్రాజెక్టుకింద, కడప-కర్నూలు కాల్వల క్రింద చిన్న కాలువలు, వంట కాలువలు త్రవ్వడానికి రు. 3 కోట్లు సహాయం యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం అర్థించినట్లు అధికార ప్రతినిధి నేడు తెలియజేశారు.

రాజోలిబండ ప్రాజెక్టుకు ఒకకోటి రూపాయలు, కడప, కర్నూలు కాల్వలకు రెండుకోట్లు అభ్యర్థించానని, కె. సి. కాల్వకు ఇప్పుడు అడిగిన రెండుకోట్ల రూపాయలలో ఒకకోటి ఈ సంవత్సరం, మరొక కోటి వచ్చే సంవత్సరం యివ్వవలసిందిగా కోరామని తెలిపారు.

ఇప్పుడు ఆర్థిక సంవత్సరం మధ్యలో ఉండటం వలన రాజోలిబండ ప్రాజెక్టు ప్రాంతంలో రు 36 లక్షలు, కె. సి. కాల్వ ప్రాంతంలో రు 60 లక్షలు మాత్రమే వ్యయం చేయవీలవుతుందని ఈ అధికార ప్రతినిధి తెలియజేశారు.

కొద్దిరోజుల క్రితం కేంద్ర ప్రభుత్వాధికారులు నవాజ్ సింగ్ చౌహాన్‌తో సహా యీ ప్రాజెక్టు ప్రాంతాలను చూసిన విషయం తెలిసినదే.

రాజోలిబండప్రాజెక్టును మైసూరు-ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి నిర్మించుతున్నాయి. హెడ్ వర్క్, 26 మైళ్ళ కాలువ మైసూరు ప్రాంతంలోను, మిగిలిన భాగమంతా ఆంధ్ర ప్రదేశ్‌లోను ఉంటాయి. ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం ఆయకట్టు 1 లక్ష 14 వేల ఎకరాలుంటుంది. ఇందులో ఏడువేల ఎకరాలుమాత్రమే మైసూరులో వుంటుంది.

మైసూరు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంముగిసేలోగా దీ నిర్మాణం పూర్తిచేయడానికి బద్ధాసంచేసిందని ఈ ప్రతినిధి తెల్లడించారు. ఈప్రాజెక్టు నీటి వలన మునిగిపోనున్న గ్రామాల విషయంలో కూడా ఒప్పందం కుదిరిందని అన్నారు.

కె. సి. కాల్వ గురించి ఇంతక్రితం తేలిన అంచనాలో చిన్న కాలువలు, వంట కాలువలు త్రవ్వడానికయ్యే ఖర్చేమీ లేదనిఅన్నారు. "నిర్వహణ ఖర్చుల డబ్బుమంటి ఈ వ్యయంచేద్దామని మొదట అనుకున్నాము ఇప్పుడుకూడా అవిధంగానే చేయవచ్చు కాని అవిధంగా అయితే అన్ని కాలువలు త్రవ్వడానికి అయిదు వత్సరాలకు పట్టవచ్చు ఈ కాలువ నిర్మాణం అతిత్వరితంగా పూర్తిచేయడానికి, తద్వారా అధికారోత్పత్తికి వీలుగా కేంద్రప్రభుత్వాన్ని ఈ సహాయం అడిగామని అధికార ప్రతినిధి తెలియజేశారు.

సింగరేణి గనులకు కేంద్ర ప్రభుత్వ సాయం

హైదరాబాద్, జూలై 29

సింగరేణి గనులకు కేంద్ర ప్రభుత్వం యివ్వవలసిన సహాయం పరిమితి, పద్ధతి గురించి చర్చించడానికి ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆగస్టు 7 వ తేదీన ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ గనుల అభివృద్ధికి, రు 4 కోట్లు యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన విషయం విదితమే. ఈసహాయంయిస్తే 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించ వీలవుతుందని ఆంధ్ర ప్రభుత్వం తెలియజేసింది.

ఇటీవల సర్దార్ స్వర్ణసింగ్ ఈ గనులను సందర్శించినప్పుడు ఆయనకెంటు వెళ్ళిన ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంత్రి అభిప్రాయాలు గురించి చెబుతూ ఆయన గనులను చూసి చాలా ప్రశంసించారనీ, మిగిలిన అన్ని గనులకంటె ఇక్కడ చాలాయాంత్రికీకరణ సౌలభ్యం ప్రవేశపెట్టారని కూడా పేర్కొన్నారనీ తెలిపారు.

గనులలోపం అడిగిన కాల్వ లోట్లలో సగం విశేషాలనుండి ఒకరితి కాలవసిన సొమ్ము గ్రి రూపంలో ఉంటుంది. ఈ గనులలో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. (వి. వి.)

రేడియో

గురువారం జూలై 31

విజయవాడ

ఉదయం : 6.30 భూపాలం; 7.15 శ్రీ. సీతారామయ్య (హైదరాబాద్ నుండి రిలే); 7.45 సంగీత కచేరీ; మధ్యాహ్నం : 1.0 సుహితాకుటుంబము; 2.0 వయోలిన్; 2.20 ఉపా॥ విద్యార్థులకు (హైదరాబాద్‌నుండి రిలే); 2.50 వయోలిన్; 3.0 మా॥ పా॥ విద్యార్థులకు : ప్రసంగము; సాయంత్రం : 6.15 గ్రామస్థులకు - విశేషాలేమిటి ? వ్యవసాయ గోష్ఠి : భూసారపరిరక్షణ శాస్త్రపరులు, వాస్తవాహిని పనుపోయిన నిమయమునుగ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7.15 రాష్ట్రాభివృద్ధి-గోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే); 7.30 హైదరాబాద్ నుండి రిలే; 7.45 మద్రాస్‌నుండి రిలే; 8.40 ఆంధ్రదేశపు జానపదగీతాలు (మద్రాస్‌నుండి రిలే); 9.30 వి. వి కనకదుర్గ : వయోలిన్; 10.30 సమాప్తి.

హైదరాబాద్

ఉదయం :7.15కి సీతారామయ్య; మధ్యాహ్నం : 1.30 లయవిన్యాసం; 2.0 టి. వెంకయ్య : వయోలిన్; 2.20 ఉపా॥ విద్యార్థులకు; 3.0 మా॥ పా॥ విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే); సాయంత్రం : 6.15 గ్రామసీమ; 7.15 రాష్ట్రాభివృద్ధి-గోష్ఠి; 7.30 పన్ను దిద్దిన పుస్తకాలు డా. లెజవాడ గోపాలరెడ్డి కేంద్ర రెవెన్యూ, పారిశ్రామికాభివృద్ధి మంత్రి; 7.45 రాగం, తానం పల్లవి టి. కె. రాధాకృష్ణన్ : వేణువు; 8.40 ఆంధ్ర దేశపు జానపదగీతాలు (మద్రాస్ నుండి రిలే); 9.30 కె సీతారామయ్య; 10.30 సమాప్తి

మద్రాసు

ఉదయము : 7.15 వాద్యసంగీతము; మధ్యాహ్నం : 12.0 కార్మికులకు; 1.0 గీతమాలిక; 1.40 గీతమంజరి; 2.0 ఆకాశవాణి రికార్డులు; 2.20 ఉపా॥ పా॥ విద్యార్థులకు; 2.50 వయోలిన్ (విజయవాడనుండి రిలే); 3.0 మా॥ పా॥ విద్యార్థులకు; సాయంత్రము : 6.15 గ్రామస్థులకు; 7.15 గ్రామస్థులకు : రాష్ట్రాభివృద్ధి-గోష్ఠి; 7.30 వయోలిన్; 7.45 మద్రాస్ ఎ కళ; 10.30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, జూలై 29

(మధ్యాహ్నం 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి పాట్ల	రు 106	12 0
నూపా	106	8 0
పవరను	72	8 0
కెండి 100 తులములు	180	0 0
1 తులము	1	13 6

ధాన్యం ధరలు

24 నెంబరు కొత్తది రు	28	0 0
తంకసాన్నాలు	26	8 0
12 నెంబరు	25	12 0
అక్కుల్లు	25	4 0
తనుము	25	0 0
కొనామణి	24	12 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది) రు.	69	0 0
తంకసాన్నాలు	61	0 0
12 నెంబరు	59	8 0
అక్కుల్లు	58	8 0
తనుము	57	8 0
కొనామణి	51/- 52	0 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥	51/- 52	0 0
కందులు	49/- 50	0 0
నల్లపెసలు (మూగాడి)	65	0 0
పచ్చపెసలు 280 పౌ॥	66	0 0
శనగలు (శేరాలి)	48	0 0
,, (పంజాబు)	42	8 0
ధనియాలు (90పౌనులు)	25	0 0
ఉలవలు	41	8 0
ఆముదాలు	48 8	0
తంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరిముక్క దళ్ళా	89	0 0
కర్రుపెల్లి నులుగు	10-8/ 12	0 0
బెల్లం ,,	8- 8-0 6	4 0
మిర్చి ,,	16-0-0 18	0 0
పీరలెల్లి	2	0 0
తింతపండు ,,	4-8-0 6	8 0
నువ్వులనూనె ,,	33	0 0
కేరళకొబ్బరి 177 పౌ॥ జడ్డయ్యపేట	69	0 0
కోకాడ	70	0 0
నూనె పుణుగు	18	0 0
,, కేజీ 160 పౌనులు	20	0 0
కొబ్బరి కాయలు 1000 పాత	189	0 0
పంచులు 100	100	0 0
డిటో ఫార్వర్డు	93	0 0
తవుడు	11/- 11	8 0

అమెరికా సైనికచర్యకు నిరసన

అనంతపురంలో అఖిలపక్షసభ

అనంతపురం, జూలై 28

లెబనాన్, జోర్డాన్ దేశాలలో అమెరికా, బ్రిటన్ సామ్రాజ్యవాదులు తమ సైన్యాలను దింపి సంగతి నిరసనగా ఈనెల 24 వ ఇక్కడ పెద్దబహిరంగసభ జరిగింది. సభలో కాంగ్రెసు పార్టీకి చెందిన శాసనమండలి సభ్యుడు శ్రీ మహమ్మద్ ఫారూక్ ప్రజాపార్టీ ముఖ్యుడు, శాసనసభ్యుడు శ్రీ పల్లాయి రామాచార్లు, ప్రజాసోషలిస్టుపార్టీకి చెందిన శ్రీ వై. రామిరెడ్డి కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పరిటాల నాగిరెడ్డి ఆంగ్లో-అమెరికన్ దురాక్రమణను నిరసిస్తూ ప్రసంగించారు. సభకు జనాబ్ మహమ్మద్ అధ్యక్షత వహించారు.

అధ్యక్షుడు ఇరాక్‌లో ప్రజా నిర్ణయం వెలువెత్తి రిపబ్లిక్‌ను స్థాపించుకున్నందుకు ఇరాక్ ప్రజలను అభినందించారు. లెబనాన్, జోర్డాన్‌లో అమెరికా, బ్రిటిషువారు తమ సైన్యాలను ఆక్రమించుకొనడం అందరు నిరసిస్తుండగా, పకిస్తాన్ అమెరికా సామ్రాజ్యవాదులకు అమ్ముడుపోయి, అభినందిస్తున్నదని ఖండించారు, ఈ పరిస్థితుల్లో పార్టీ రేషాలు లేకుండా భారతదేశం సామ్రాజ్యవిరోధాన్ని బలపరుస్తున్నదని తెలుపడం అవసరమని చెప్పారు. శ్రీ మహమ్మద్ గారు ఉరుదులో ఉపన్యసించారు.

తర్వాత శ్రీ పల్లాయి రామాచార్లగారు ఇలా అన్నారు:

"తూర్పు లెబనాన్‌లో అమెరికా సైన్యం దిగడంవల్ల యుద్ధభయం యెక్కువైంది. అన్ని చోట్ల ధరలు పెంచేస్తున్నారు. లెబనాన్‌లో ఎన్నికలు జరుపనందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబడినారు. అది వారి అంతరంగిక సమస్య. ఈ విషయమే స్వరాజ్యసమితి కార్యదర్శి, అక్కడికి వెళ్ళివచ్చిన కమిటీ చెప్పింది. అందులో భారత ప్రతినిధిగూడా వున్నాడు. కాని ఇంతలోనే ఇరాక్‌లో విప్లవంజరిగింది. అమెరికా తమ మాట వినమనుకు యేమి ముప్పువస్తుందో అని లెబనాన్‌ను ఆక్రమించుకొన్నది. ఆ ఆక్రమణల కొట్టిపాటలమధ్య ఇతరులు కొట్టబడటం యెంత అపచారమో ఇది కూడా అంతే దీనెత్రాలాగో అమెరికా ఆక్రమణకు నిరసన తెలిపితే చాలు. సెప్రాలు వెనకాల ప్రజల అండదండలున్నాయని తెలపడం అవసరం.

తర్వాత శ్రీ వై. రామిరెడ్డిగారు మాట్లాడుతూ యే దేశపు అంతరంగిక సమస్యలలోనైనా యే దేశముకూడా జోక్యముకలగనుకోకూడదన్నారు.

తర్వాత శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు మాట్లాడుతూ అరబ్బుదేశాలలో స్వాతంత్ర్యోద్యమ చరిత్రను, అచ్చట అమెరికా బ్రిటిషు సుత్తి వ్యాపారస్థులు సాగిస్తున్న దోపిడీని వివరించి ఇలా అన్నారు:

యుద్ధము ఆపకపోతే మన దేశాభివృద్ధి తుంటుపడక తప్పదు. ఈజిప్టు యుద్ధములో మన రెండవ పంచవర్ష ప్రణాళిక కుంచించుక పోయింది. ఈ సారి యుద్ధమువస్తే సామ్రాజ్యవాదం నాశనమయినా విపరీతమయిన మారణహోమం జరుగుతుంది. మన పంచవర్ష ప్రణాళిక ఆయుధోత్పత్తి ప్రణాళికగా మార్చవలసి వస్తుంది. అందువల్ల మనం కట్టులో వలసిన ప్రాజెక్టు ఫ్యాక్టరీలు నిలచిపోక తప్పవు.

సొసైటీ ఎరువుల బస్తాలు మాయం

పెనుగొండ, జూలై 26

అనంతపురంజిల్లా పెనుగొండ తాలూకా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కలసి, సొసైటీకి చెందిన 8 బండల పల్చేటు బస్తాలు ఏవో దొంగతనాన్ల వ్రాసి జిల్లా వెలుపలగల వ్యాపారులకు అమ్మివేశారని తెలుస్తున్నది. కొంత మంది డైరెక్టర్ల కోర్కెపై ఈ విషయం చర్చించేందుకు ఈ నెల 24 వ సొసైటీ డైరెక్టర్ల సమావేశం జరిగింది. సమావేశానికి హాజరయిన అసిస్టెంటు రిజిస్ట్రారు ఇంగాంటివి అన్నిశాఖలలోను జరుగుతాయి కాబట్టి వీనిపై పెద్ద రాద్ధాంతం చేయడం భావ్యం కాదని వచ్చకెప్పడానికి ప్రయత్నించారట. కుదరక యీ విషయం విచారించడానికి ఒక సబ్ కమిటీని వేశారు.

ఈ సొసైటీ అధ్యక్షుడు ఒక ప్రముఖ కాంగ్రెసువాది.

ఎలమంచిలి కమ్యూనిస్టు కమిటీ సమావేశం

ఎలమంచిలి, జూలై 27

ఎలమంచిలి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఎలమంచిలిలో ఈ నెల 21 వ తేదీన జరిగింది. కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ వై. నిజయకుమార్‌గారు హాజరయ్యారు.

పార్టీనిర్మాణం, ప్రజాసంఘాల నిర్మాణం ఇట్టెంపాడు 12 వ తేదీలోగా పూర్తిచేయాలని, ఇట్టెంపాడు నెలలో 13, 14, 15 తేదీలలో కమిటీ గ్రామంలో తాలూకా పార్టీ మహాసభలు జరపాలని నిర్ణయించారు. ఇంతవరకూ తాలూకాల్లో పార్టీనిధికు. 1375 లు చందాలాలు వచ్చాయి. రు. 560 లు వసూలు అయింది.

22 వ తేదీ సాయంత్రం శ్రీ వెలగా నీర భద్రరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ వై. విజయకుమార్‌గారు లెబనాన్‌లో అమెరికా సైనికచర్యాన్ని నిరసిస్తూ ఉపన్యసించారు. అమృతసర్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో చేసిన తీర్మానాన్ని వివరించారు. జాతీయ పునర్నిర్మాణానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విజయానికి అన్నిపార్టీలు ప్రజాస్వామిక వాదులూ పనిచేయాలని కోరారు.

అనంతరం శాసనమండలి సభ్యులు జిల్లాకమిటీ సభ్యులు శ్రీ వెంటుగోటి రమణగారు ఉపన్యసించారు. ప్రభుత్వం చేపట్టిన అధిక పన్నుల విధానాన్ని తీవ్రంగా నిరసించారు. ధనవంతులపై పన్నులభారం తక్కువగానూ, పేదవారిపై ఎక్కువగానూ పడుతుందని, ఈ విధానాన్ని చేపట్టిన కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలయిబ్బందులను పరిష్కరించలేదని అన్నారు.

సహకార సంఘాలలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని, పార్టీ రాజకీయాలతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలియజేశారు. ఇందువల్ల కొన్ని సంఘాలు రద్దుకాకుండా, అప్పు పొందకుండా చాలా యిబ్బందులకు లోనవుతున్నాయని, ఇది సహకార ఉద్యమానికే హానికరమని, ప్రభుత్వం తన పక్షపాత వైఖరి విడనాడాలని కోరారు.

జరంపురం మున్సిపల్ ఎన్నికలు

జరంపురం, జూలై 26

జరంపురం మున్సిపల్ చైర్మన్‌గా శ్రీ బృందావన నాయుడు (కాంగ్రెస్) ఎన్నికయినట్లు ప్రకటించి ఐదింది. ఆయనతో కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ పూసపాటి జగన్నాథరావుగారు పోటీచేశారు.

శ్రీ బృందావన నాయుడుకు 14 ఓట్లు వచ్చాయి. శ్రీ జగన్నాథరావుకు 10 ఓట్లు వచ్చాయి. వైస్ చైర్మన్‌గా శ్రీ ప్రత్తి సూర్యనారాయణమూర్తి (కాంగ్రెసు) ఎన్నికయినారు. ఆయనకి 16 ఓట్లు వచ్చాయి. ఆయనతో పోటీచేసిన శ్రీ బసంత కుమార్ పాణిగ్రాహికి 7 ఓట్లు వచ్చాయి.

కాంగ్రెసులో రెండు ముఠాల మధ్య పోటీకి నాలుగురోజుల నుండి తీవ్ర సంక్షోభం ఏర్పడింది. శ్రీ ప్రత్తి సూర్యనారాయణమూర్తి పోటీ కమ్యూనిస్టుపార్టీని విడిచి యిటీవల కాంగ్రెసులో చేరారు.

ఈ చైర్మన్ ఎన్నికతో కాంగ్రెసులో పెద్ద చీలికలు వచ్చే సూచనలు అగ్నాయి. ఈ ముఠా రాజకీయాలు యిటీవల అన్ని రంగాల్లో అడుగడుగునా అగుపిస్తున్నాయి.

రు. 10 వేలనిధి సేకరణకు

ఉపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తి

కార్యవర్గ సమావేశం తీర్మానాలు

విజయవాడ, జూలై 28

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ నిధికింద తీసుకొనిన ఆధారంగా రు 10 వేల రూపాయలు సేకరించాలని, అందుకు తగిన కమిటీలు, కార్యకర్తలు ఉత్సాహంగా కదలి పని చేయాలని కోరుతూ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

తమ తాలూకా, జిల్లా, రాష్ట్ర సంఘాలు అత్యధికంగా చాలా క్లిష్ట దశలో వున్నాయని, ఈ లోపాన్ని సరిచేయడం అందరు తమ కర్తవ్యంగా ఎంచుకోవాలని విజ్ఞప్తిచేశారు.

వివరాలు నివ్వవలసిన అవసరాన్ని గుర్తిస్తూ కార్యకర్తలు తమవద్దకు వచ్చినా రాకపోయినా వివరాలివ్వాల్సిందేనని, సంఘాలు మరింత కష్టపడుతూ సేవచేయడానికి పీలు కల్పించాలనీ ఉపాధ్యాయులనురాష్ట్ర కమిటీ కోరింది.

ఈ సమావేశం విజయవాడలో శ్రీ సి. హెచ్. అప్పయ్యగారి అధ్యక్షతను జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎం. ఎల్. సి.) గారు ఎన్నికలపైన, ప్రస్తుత పరిస్థితులు, ఉపాధ్యాయుల కర్తవ్యాలపైన నివేదిక సమర్పించారు.

ఎలిమెంటరీ, సెకండరీ ఉపాధ్యాయులు స్కేళ్ళలో రు 5 లు పెంచినందుకు ప్రభుత్వాన్ని రాష్ట్రకార్యవర్గం అభినందించింది.

ఫెడరేషన్ నలపక్షాన శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ పి. శ్రీరామమూర్తిగార్లకు ఓట్లిచ్చి గెల్పించిన ఉపాధ్యాయ ఓటర్లకు యీ కమిటీ అభినందనాలు తెలియజేసింది.

ప్రభుత్వం నియమించిన కమిటీ చేయబోయే సిఫారసులను ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలని కోరింది.

ఎలిమెంటరీ ఉపాధ్యాయుల సమస్యలు - వారి ఉద్యమాన్ని గురించేశారు, సెకండరీ, కాలేజీ ఉపాధ్యాయుల సమస్యలు, వారి ఉద్యమ అభివృద్ధి అవకాశం యిచ్చి మరింత విశాలంగా "ఉపాధ్యాయ" పత్రికను అభివృద్ధిచేయడానికి వీలుగా "ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మాసపత్రిక" అను పైటిల్‌ను పత్రికకుండి తొలగించాలని ఈకమిటీ తీర్మానించింది.

తమ కుటుంబాలలో కలిగిన ఆనారోగ్య పరిస్థితులను పట్టించిన వారికి గాను శ్రీ పి. హెచ్. లక్ష్మయ్య, శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగార్లకు 200,300 రూపాయల చొప్పున మెడికల్ అలవెన్సు యివ్వాలని ఈ కమిటీ తీర్మానించింది.

శ్రీ పి. మునికన్నయ్య, శ్రీ ఉదయచంద్ర పట్నాయక్, శ్రీ బి. వెంకట సుబ్బయ్యగార్ల సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ వేరొక తీర్మానం చేశారు.

జిల్లాబోర్డు స్కేలు అభీష్టత ఉత్తర్వుపొంది సంఘాలలో చేరాలన్న ప్రభుత్వ ఉత్తర్వును, రద్దు చేయించి, ఉపాధ్యాయుల సంఘ స్వాతంత్ర్య హక్కును కాపాడు కోవడానికి కోర్టు చర్య తీసుకోవాలని కార్యవర్గం తీర్మానించింది.

ఇదివరకు ఇచ్చిన కోటాల ప్రకారం ఇన్సూరెన్సు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని, మొదటి సంవత్సరం వచ్చిన కమిషన్‌లలో 40% రాష్ట్రానికి, 40% జిల్లా సంఘానికి, 20% తాలూకా సంఘాలకు యివ్వాలని తీర్మానించారు.

ఒకే తాలూకాలో గానుండా, అనేక తాలూకాలలో ఒకే కమిషన్ మేనేజిమెంటు క్రింద పనిచేస్తున్న ప్రాథమికోపాధ్యాయులలో ఎక్కువ సర్వీసు కలిగినవారు వున్నప్పటికీ, ఆ మేనేజిమెంటు క్రిందవుండే ఇతర తాలూకాలలో వారికంటే తక్కువ సర్వీసు కలిగిన టీచర్లు పనిచేస్తున్నప్పటికీ వ్యవహారాల్లో కారణం చేతనే ప్రాథమికోపాధ్యాయులు సీనియారిటీ ప్రకారం వారిని గుర్తించి చేర్చుకొన్నారని, యీ అన్యాయాన్ని గుర్తించి, మిగిలిన పాఠశాలల్లో మేనేజిమెంటును బట్టి యూనిటుగా తీసుకొని వ్యవహరించాలని యీ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

సెకండరీ ఉర్దూ పాఠశాలల్లోని పాఠశాలలను కూడా స్వాధీన పరచుకొనేందుకు నిర్ణయించినందుకు ప్రభుత్వాన్ని ఈ కమిటీ అభినందించింది. స్వాధీనంచేసుకున్న ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యోగ నిర్మాణ వయస్సును 60 సంవత్సరాలవరకు పెంచడం ద్వారా, సెకండరీగ్రేడ్ టీచర్లకు సెకండగ్రేడ్ స్కేలు ఇవ్వడం ద్వారా నిజాంపట్టణంలోని ఉపాధ్యాయులకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించి, పాఠశాలల స్వాధీన కార్యక్రమాన్ని సుకరంచేయాలని ఈ కమిటీ ప్రభుత్వాన్ని అర్థించింది.

పోలీసుజులుంకు నిరసనగా

రిక్షా డ్రైవర్ల ఊరేగింపు

మహబూబ్‌నగర్, జూలై 28

స్థానిక పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టరు జులుంపూరు, అతనితో మరికొందరు సివిల్ సర్వెంటు అల్లుబుద్ధికి నిరసన తెల్పడానికై నేడు 2 వందలమంది రిక్షా డ్రైవర్లు పురవీధుల్లో ఊరేగింపు చేశారు.

ఇటీవల తేదీ పైరగ్గు మిన్నుతాకని జోరుతో రోడ్డుపై వెళ్తున్న పదవతరగతి సబ్‌ఇన్‌స్పెక్టరు దారులో ఉన్న ఒక రిక్షాను ఢీకొట్టాడు. ఫలితం రిక్షా డ్రైవరుకు కాళ్లు చేతులు పెద్దగాయాలు తగిలాయి. నుజ్జునుజ్జు అయ్యాడు రిక్షాడ్రైవరును ఆసుపత్రికి పంపి, ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. కాని, దీనివల్ల తనకేమి మూట వస్తుందోపోనీలెమ్మని, సబ్‌ఇన్‌స్పెక్టరు ఆసుపత్రి వద్దకు చేరిలో ఏమి తోడాడోకాని, గాయాలైనా మానకనే రిక్షా డ్రైవరును ఆసుపత్రి నుండి పంపించేశారు.

ఈ సంఘటన ప్రజలలో చాలా ఆందోళన కలిగించింది. పోలీసు జులుంపుకు, పోలీసులతో మరికైన మానవత్వాన్ని కూడా మరచిపోయిన సివిల్ సర్వెంట్ అక్రమప్రవర్తనకు నిరసన తెల్పడానికి రిక్షా డ్రైవర్లందరూ ఊరేగింపుచేసి తరువాత జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆఫీసు ఎదుట మైదానంలో బహిరంగసభ జరిపారు. సభలో శ్రీహరి, పరుతులాచేగ్, శ్రీ కె. ఆర్. నాయుడు, శ్రీ శివశంకర్ ప్రసంగించారు.

అక్కడికక్కడే రిక్షా డ్రైవర్లు సంఘం ఏర్పాటుచేసుకొని శ్రీహరిని అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు."

మంగళగిరి, జూలై 27

మంగళగిరి పంచాయితీ బోర్డు వారు శ్రీ విప్రా లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను సమావేశమై కమ్యూనిస్టుపార్టీ బలపరచిన 7 వ వార్డు సభ్యులు, ముస్లిం ప్రముఖులు అయిన శ్రీ బాబూ సాహెబ్‌గారి అకాల మరణానికి సానుతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

నెత్తురు కక్కి మైకా కార్మికుని మరణం

నూజివీడు, జూలై 27

నెల్లూరుజిల్లా కర్యాణరామపురం గనిలో ఇరవై సంవత్సరాల నుండి పనిచేస్తున్న జంపన్ మాలీ పాల్యాం వెంకటేశ్వరయ్య ఈనెల 22 వ తేదీ తన ఇంటివద్ద నెత్తురు కక్కి అక్కడనే ప్రాణం విడిచాడు.

ఇరవై పనిపోకముందు దగ్గుతో బాధపడుతూ అప్పుడప్పుడు కొద్దిగా నెత్తురు కూడా పడుతూ వచ్చిందని తెలిసింది.

సిలికాసిస్ జబ్బుచేసిన కార్మికులు కొంతమంది దగ్గుతో బాధపడుతున్నారు. వారికి అన్నం జీర్ణం కావడంలేదు. కొంతమంది శరీరంలో వేడి ఎక్కువై నెత్తురు కక్కుతున్నారు. పని పోయిన వెంకటేశ్వరయ్య పూట గడవనందున పనికి వెళ్ళుతూవచ్చాడు.

పైగనిలోనే జంపనుపని చేసే కలకల వెంకటయ్య సిలికాసిస్ జబ్బుతో బాధపడుతూ పనిచేయలేక నిలబడిపోయాడు. ఆ రోజు రాత్రి కమిషనర్ కోర్టులో 5 మాసాలక్రితం నిర్ధారణజరిగింది. కాని నష్టపరిహారం చెల్లించలేదు.

శులేఖా పెన్ సంతృప్తి నిచ్చును

సోల్ డిస్ట్రిబ్యూటర్లు :

పెన్ మెన్స్ ఇండస్ట్రియల్ సర్వీసెస్,

కాందిల్లి, బొంబాయి-3, యస్. వి.

లోకల్ ఏజెంట్లు :

12, సామసేవీధి, బొంబాయి

బొగ్గుపరిశ్రమ నిర్వహణలో

కార్మికులకు భాగస్వామ్యం

కేంద్రమంత్రికి సింగరేణికార్మికసంఘం విజ్ఞప్తి

కొత్తగూడెం, జూలై 26

బొగ్గు పరిశ్రమలో, ముఖ్యంగా, ప్రభుత్వ రంగంలోని బొగ్గుగనుల్లో కన్నింటికీ పెద్దదయిన సింగరేణిబొగ్గుగనుల నిర్వహణలో కార్మికులను భాగస్వాములుగా చేయాలని సింగరేణి బొగ్గు కార్మికసంఘంవారు నేడిక్కడికి వచ్చిన కేంద్ర ఉక్కు, గని పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానందకు విజ్ఞప్తి చేశారు.

యూనియన్ వారు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికై కోరిన 4 కోట్లఅప్పు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని కోరారు. అలా చెల్లించకపోయినట్లయితే పరిశ్రమాభివృద్ధికుంటుపడడమే కాక, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సౌకర్యార్థం తలపెట్టిన పథకాలలో కోతబడుతుందని, ఇందువల్ల ఉత్పత్తి దెబ్బతింటుందని హెచ్చరించారు. కాబట్టి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అప్పు విషయమై ఉభయులకు అంగీకారయోగ్యమైన ఒక ఒప్పందానికి రావాలని యూనియన్‌వారు విజ్ఞప్తి చేశారు.

పుప్పలమెత్తి బోర్డు ఎన్నికలు

నూజివీడు, జూలై 27

నెల్లూరుజిల్లా నూజివీడుతాలూకా పుప్పలమెత్తి గ్రామపంచాయితీబోర్డు ఎన్నికలు ఈనెల 24 వ తేదీ జరిగాయి.

శ్రీయుతులు అల్లూరి బలరామిరెడ్డి, గ్రందం కర్రెయ్య, నాగమంతల యామాలయ్య పోటీ చేసి కాంగ్రెసు ఎన్నికయ్యారు. పుప్పలమెత్తి, హరిజనవాడ కలిపి మూడు స్థానాలకు పోటీ జరిగింది. గ్రామాభ్యుదయసంఘాధ్యక్షుడు శ్రీ కందుల శ్రీనివాసులురెడ్డి, శ్రీ యిరగు వెంకట్రామిరెడ్డి, శ్రీ వసుల వెంకయ్య (హరిజన) పెద్ద మెజారిటీతో ఎన్నికయినారు.

మేజర్ పంచాయితీ బోర్డును విభజిస్తామని ప్రభుత్వ నోటీస్

ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ వర్గంచే అధికార దుర్వినియోగం

బుక్కపట్నం, జూలై 27

అనంతపురంజిల్లా బుక్కపట్నం పంచాయితీ విభజన ఎందుకు జరగకూడదో, సంజాయిషీ యివ్వాలని కడప రీజనల్ ఇన్‌స్పెక్టర్ నుండి బుక్కపట్నం పంచాయితీబోర్డుకు నోటీసు ఇచ్చారు. దానిమీద పంచాయితీ 23 న సమావేశం ఏకగ్రీవంగా క్రింది తీర్మానం చేసింది.

బుక్కపట్నం, కొత్తచెర్వు గ్రామాలు కలసి చాలాకాలం నుండి ఒకే పంచాయితీగానున్నది. ప్రభుత్వం చిన్నచిన్న (మైనర్) పంచాయితీలను కలిపి ఆదాయం, వ్యయాలను చౌకగా చేయుటకు ప్రాంతాల వారీగా ఒక అధికారిని ఏర్పాటుకు ప్రభుత్వం తలపెట్టినప్పుడు ఈ పంచాయితీని విభజన చేయడానికి మా అభ్యంతరాన్ని తెలియజేస్తున్నాము.

బుక్కపట్నం, కొత్తచెర్వు రెండు పంచాయితీలు లేదా ప్రత్యేక ఎడల సిబ్బంది ఖర్చులు తలకు పెంచిన బరువును రెండు పంచాయితీలు సౌకర్యవంతమవుతుంది.

పన్నులు పెంచి ఆదాయం కూడ కట్టుటకు రెండువీధిగ్రామాలు, పెట్టుబడి పెరుగుటకు కలకిన యితర మార్గాలులేవు. అందుకని ఈ బుక్కపట్నం పంచాయితీని విభజించకూడదని మా అభ్యంతరాన్ని తెలియజేస్తున్నాము.

గత ఎన్నికల్లో ఈ మేజర్ పంచాయితీ కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ తిరుపాలరెడ్డి అనుచర వర్గం చేతిలోనుండి జారిపోయింది. దానితో ఈ పంచాయితీలో చేరిన బుక్కపట్నం కొత్తచెర్వు గ్రామాలను వేరుచేసి, మళ్ళీ ఎన్నికలు జరిపించడానికి ఈ పన్నాగం పూనుకొన్నది. అందువల్ల ప్రభుత్వంలో తమకున్న పలుకుబడిని వినియోగించుకొని ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు దాటినప్పటికి అధ్యక్షుని ఎన్నికలు వాయిదా వేయించారు. ఇప్పుడు అధికారులు ఈ నోటీసు అందజేశారు.

సిద్ధరాంపురం ప్రాంతంలో కరువు

సిద్ధరాంపురం, జూలై 26

అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకా సిద్ధరాంపురం ప్రాంతంలో ఈసారి పదునువానకూడా రాకపోవడంవల్ల కరువుపరిస్థితులేర్పడినాయని సిద్ధరాంపురం పంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ సి. పీరిరెడ్డి వ్రాస్తున్నారు.

వారిలా తెలియజేస్తున్నారు:

ఈ ప్రాంతంలో సిద్ధరాంపురం, గోనిపల్లి, చిన్నరాయనిపల్లి, మారాల, ఏలుకుంట్ల మొదలగు గ్రామాలున్నవి. ఈ సంవత్సర ఆరంభమునుండి ఒక పదును వానకూడ రాలేదు. పొలాలలో పీరలేదు. పెట్టిన పంటలు రాక, పొన్న ఎండిపోతున్నవి. వేరుశనగయింకా వేయలేదు.

గత సంవత్సరము కూడ ఈ ప్రాంతంలో పంటలు పండలేదు. రైతులు ఇండ్లలో ధాన్యం లేదు. ఇక కూలిపనులు లేవు. ఇంట్లో గింజలులేవు. పస్తులు ప్రారంభ మయాయి.

ఈ పరిస్థితిలో కూడ ప్రభుత్వమువారు కోయ్యమ తీసుకోలేదు. కనీసం కమిషన్ కూడ యివ్వలేదు. వ్యాపారస్థులపై పన్ను, పాతకక్షదారులపై అప్పులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే కరువు నివారణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు విషమిస్తాయి.

వరంగల్లుతాలూకాలో పెద్ద ఎత్తున పశువుల మరణం

వరంగల్లు, జూలై 26

వరంగల్లు తాలూకా పర్వతగిరి, కోళ్ళకల్లు, సోమారం, నారాయణపురం పడ్లకొండ గ్రామాలలో గత మూడునెలల నుండి పశువులకు పశువులు మరణించి వ్యవసాయ పనులు కుంటుపడ్డాయి. జాతీయ విస్తరణ కేంద్రం వారు పశు చికిత్సకులు యిచ్చిన మందులు చాలా పాతవి, నిష్ప్రయోజనమైనవి. వీటివల్ల ఒక్క పశువుకూడ కోలుకోలేదు.

ఈ నెల 23 న బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు పర్వతగిరికి వచ్చినప్పుడు ప్రజలు ఈ విషయం అయనకు విన్నవించుకొన్నారు. తనకీ విషయం ఇంతవరకు తెలియనే తెలియదనీ, తనుచర్యలు తీసుకొంటానని శాస్త్రానం చేశారు. ప్రభుత్వం ఈప్రాంతానికి తనుమందులు తక్షణం సరఫరా చేయాలని స్థానిక కమ్యూనిస్టుపార్టీ అబ్బూరారావు కోరారు.

సభలు సమావేశాలు

విజయనగరం పట్టణ కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఆగస్టు 12, 13 తేదీలలో జరుగుతుంది.

హాస్యనటునికి సన్మానం

విజయనగరం, జూలై 27

సినీ హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారికి విజయనగరంలో ఈనెల 19 వ తేదీ స్థానిక సినీ ప్రేక్షక బృందాలవారు సన్మానం జరిగింది. సభకు స్థానిక అనకరి మేజిస్ట్రేటు శ్రీ వి. వి. ఆర్. మూర్తిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. గురువులురెడ్డిగారు రేలంగి గారి హాస్య నటనా చాతుర్యాన్ని ప్రస్తుతిస్తూ సన్మానపత్రం సమర్పించారు. శ్రీ రేలంగిగారు తనకు జరిగిన సన్మానానికి ఉచితరీతిని జవాబిచ్చారు.

కేరళలో శాంతి వాతావరణం నెలకొల్పడానికి తోడ్పడండి

దేశభక్తులందరికీ కేరళరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

['విశాలాంధ్ర' విలేఖరి]

తిరువనంతపురం, జూలై 27

పార్టీ విభేదాలతో నిమిత్తంలేకుండా దేశభక్తులంతా కేరళలో శాంతి వాతావరణం నెలకొనేందుకు కృషిచేయాలనీ, శాంతి భద్రతలను కాపాడాలనీ విజ్ఞప్తి చేస్తూ కేరళ కమ్యూనిస్టుకమిటీ నేడొక ప్రకటన చేసింది.

ప్రతిపక్ష నాయకులూ, వారి పలువురు అనుగ్రహింత నున్నవారూ అనుసరిస్తున్న హింసాకాండలను, రెచ్చగొట్టే దుందుడుకు చర్యలనూ మానుకోవటానికి పనిచేయాలని కేరళ కమ్యూనిస్టు కమిటీ ఆ విజ్ఞప్తిలో తెలియజేసింది.

ఎవరెంత రెచ్చగొట్టినా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు రెచ్చిపోవద్దనీ, ఓర్మితోనూ, త్యాగబుద్ధితోనూ సంఘర్షణలు జరగకుండా చూడాలని పార్టీ సభ్యులను ఆదేశించింది.

రాష్ట్రకమ్యూనిస్టు కమిటీ, శాసన సభా కమ్యూనిస్టుపార్టీ సంయుక్తంగా సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను సమీక్షచేసిన తరువాత రాష్ట్రకమిటీ ఈ పత్రికా ప్రకటన చేసింది.

సమావేశం జరుగుతుండగానే క్విలన్‌వద్ద పోలీసు కాల్పులు జరిగాయి. ఈ దురదృష్టకరమైన ఘటన సమయంలోనే కేరళ కమ్యూనిస్టుకమిటీ తన ప్రకటనలో ప్రస్తావించి, పార్టీ నాయకత్వాన ప్రభుత్వం అధికారంలో వుండగా పోలీసు కాల్పులు జరపవలసిన పరిస్థితి ఏర్పడినందుకు తన తీవ్రమైన విచారాన్ని వ్యక్తం చేసింది.

కొందరు పనిగట్టుకొని జరుపుతున్న చర్యలు

అయితే ఈ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ ఒక విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకొనిరావలసింది. ఇటీవలే యాదృచ్ఛికంగా జరిగిన పరిణామమనడానికి; ప్యార్థ ప్రయోజనాలనుగల కొందరు, ప్రతిపక్ష పార్టీల నాయకులు, అభివృద్ధి నిరోధకులైన కమ్యూనిస్టు వ్యతిరేకులు కొందరు కలసి ఉద్దేశ్య పూర్వకంగా దౌర్జన్యకాండలు జరిపి, ఇతరులను రెచ్చగొడుతున్నారు. రాష్ట్రంలోని విద్యార్థులను, కార్మికులను అరాజక చర్యలకు పురికొల్పుతున్నారు.

త్రిచూర్ జిల్లాలోని కరంద్ర కళ్లిలో కమ్యూనిస్టుపార్టీ ఊరేగింపు జరుగుతూండగా దానిపై కాంగ్రెసువారు దాడిచేశారు. తత్ఫలితంగా జరిగిన ఘర్షణలో అయిదుగురు చనిపోయారు.

కేరళలోకమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు లభించిన సంపూర్ణమైన పౌరహక్కులను దుర్వినియోగపరచి, చట్టబద్ధమైన పరిపాలన కొనసాగకుండా చేయడానికి కొందరు పనిగట్టుకొని విధ్వంసక చర్యలను రెచ్చగొడుతున్నారు. ఘర్షణలను రెచ్చగొట్టి, అరాచక పరిస్థితులను తెచ్చిపెట్టడానికి వారు యత్నించుతున్నారు. ఈ పరిస్థితికి పార్టీ తన తీవ్రమైన ఆందోళనను వ్యక్తపరుస్తున్నది. ఈ పరిణామాలకు ఒక్క కమ్యూనిస్టుపార్టీయేగాక, దేశభక్తులంతా, సజ్జనులంతా ఆందోళన చెందుతున్నారు. ఇందుకు తమ అసమ్మతిని వారు బహిరంగంగానే ప్రకటించుతున్నారు.

కాంగ్రెసువారి వింత ధోరణి

కాని, ఇటీవల ఎర్నాకుళంలో సమావేశమైన కేరళప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల అధ్యక్షులు పరిస్థితిని అదుపులో పెట్టేందుకు సహాయపడే బదులు అరాజక చర్యలను ప్రోత్సహించే విధంగా వ్యవహరించడం అత్యంత శోచనీయంగావుంది. కమ్యూనిస్టుపార్టీ విధానాలను, కమ్యూనిస్టుప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ఈ సమావేశంలో నిర్ణయించుకొని, అందుకుగాను ఒక కార్యాచరణపథకాన్నికూడా ఎన్నుకొన్నారు. అవసరమైతే కాంగ్రెసునిబంధనావళిని రద్దుచేసి దాని అధికారాలన్నీ జేబట్టడానికి ఈ కార్యాచరణపథకానికి అవకాశంకూడా యిచ్చారు. రహస్యా కార్యాలేకుండా వారి కోటులను బలప్రయోగంతో గురించి సంప్రతించడానికి కేరళ పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కాని ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులెవ్వరూ ఆ సమావేశానికి హాజరుకాలేదు. సీతారాం మిల్లు తగాదా పరిష్కారానికి ఎన్ని సూచనలు చేసినా వారు అంగీకరించలేదు. పైపెచ్చు విద్యార్థులను రెచ్చగొట్టడానికి సిద్ధమయ్యారు. కమ్యూనిస్టుపార్టీని ప్రజలనుండి వేరుపరచి, దానిని తుదముట్టించడమే తమ లక్ష్యంగా పెట్టుకొన్నట్లు కాంగ్రెసు నాయకులు బహిరంగంగా ప్రకటనలు చేశారు. అవసరమైతే గాంధీజీ అహింసా విధానాన్ని శాస్త్రీయంగా విరమించడానికి కూడా సిద్ధమేనని బహిరంగంగా చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ అంతర్యుద్ధాన్ని వాంఛించుకున్నదని కాంగ్రెసువారు చేస్తున్న ప్రచారానికి ఏ మాత్రం అర్థంలేదని కేరళ కమ్యూనిస్టుకమిటీ స్పష్టం చేయదలచింది. సోషలిజాన్ని శాంతియుత మార్గాల ద్వారా సాధించడమే తమ ఆశయమని కమ్యూనిస్టుపార్టీ తన అమృతసర్ మహాసభలో స్పష్టంగా ప్రకటించింది. అంతేకాదు; కమ్యూనిస్టు పరిపాలనలో ప్రతిపక్ష పార్టీలు పనిచేయడానికి సంపూర్ణమైన అవకాశం వుండగలదని కూడా తేటతెల్లంచేసింది. అఖిలభారత పార్టీ మహాసభలో చేయబడిన నిర్ణయాలకు భిన్నంగా ఏ కమ్యూనిస్టు వ్యవహరించదు. కేరళలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి తన్చిన తరువాత అది అనుసరించుతున్న విధానాలే ఇందుకు ప్రబలనిదర్శనాలు. కేరళలో ప్రతిపక్షాలు కాంగ్రెసు పాలనలో కంటెహెచ్చుగా పౌరహక్కులు అనుభవిస్తున్నాయన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు.

నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన సోషలిస్టు నాయకుని అరెస్టు

త్రిచూర్, జూలై 28

లోహియా తర్గానికి చెందిన సోషలిస్టు పార్టీ కేరళ కమిటీ అధ్యక్షుడు శ్రీ మనక్‌లాల్ 144 సెక్షన్ ధిక్కరించినందుకుగాను పోలీసులు నేటి సాయంత్రం ఇక్కడ అరెస్టుచేశారు.

ముకుందాపురం, త్రిచూర్ తాలూకాల్లో 25వోట్లు ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తామని త్రిచూర్ జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ నేడు ప్రకటన చేసింది.

కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు సాయం

యిస్తామని ప్రభుత్వప్రకటన

తిరువనంతపురం, జూలై 29

చందనతోపు కాల్పుల్లో మరణించినవి ఇద్దరు, గాయపడినవి ఆరుగురు మాత్రమేనని కేరళ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. కాల్పుల్లో ముగ్గురు మరణించారని తెలుపబడిన వార్తలు యథార్థంకాదని ప్రభుత్వం స్పష్టంచేసింది. గాయపడిన అర్జునను తిరువనంతపురం మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకొనివెళ్లారనీ, అక్కడ వారు చికిత్సపొందుతున్నారనీ ప్రకటనలో తెలిపారు.

ఈదురదృష్టకర సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు సముచిత సహాయం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని కూడా తెలిపారు.

ఉద్రిక్తతను తీవ్రపరచే ప్రదర్శనలు

క్విలన్, జూలై 28

క్విలన్‌లో 144 వ సెక్షనును ధిక్కరించి రివల్యూషనరీ సోషలిస్టు పార్టీవారు ఒక ప్రదర్శనం జరుపజూశారు. ఆ సందర్భంలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.

తిరుచూర్‌కి పడిహేనుమైళ్ళ దూరంలోఉన్న ఆలూర్ అనేచోట 144 వ సెక్షనును అతిక్రమించి ప్రదర్శనలూ, బహిరంగసభా జరపడానికి కొందరు విద్యార్థులూ, ఇతరులూ ప్రయత్నించారు. అలా చేయకూడదని పోలీసు అధికారులు చాలసేపు విజ్ఞప్తి చేసినా వినకపోవడంవల్ల చివరకు మెల్లగా లాఠీలు ప్రయోగించి చెదరగొట్టవలసివచ్చింది.

సంబూద్రిపాద్ ప్రకటన

(4 వ పేజీ తరువాయి)

అమోదించడం లేదని ప్రతిపక్షాల వారు ఒక ప్రకటన చేసినట్లయితే, ప్రధాని నెహ్రూగారు కాంక్షించిన పరిస్థితిని నెలకొల్పడానికది ఎంతైనా తోడ్పడగలదని ఆ మిత్రులకు స్థాపకం చేస్తున్నాను.

నిష్పాక్షిక విచారణకు సిద్ధం

"రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలన్నిటినీ ప్రభుత్వం తీసుకుంది. తీసుకుంటుందికూడా. ఇందుకు నాకేమీ సంశయంలేదు. పరిస్థితి అంతటినీ గురించీ - ప్రస్తుత ఆందోళన దాని పుట్టు పూర్వోత్తరాలు, ఆస్తులకూ మనుషులకూ కలిగినవన్నీ, ఈ పరిస్థితి నెదుర్కోడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, తదితర విషయాలన్నిటిని గురించి నిష్పాక్షిక విచారణ జరిపించేందుకు ప్రభుత్వం తనవంతుకు కూడా సిద్ధంగా ఉన్నదని కూడా ఇదే సమయంలో నేను చెప్పదలచుకున్నాను. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోఉన్న ప్రమాదకర ఉద్రిక్తతి తన్ని, అన్ని రాజకీయపార్టీలూ, సంస్థలూ తమ కార్యకలాపాలను అత్యంత స్వేచ్ఛగా కొనసాగించుకోడానికీ, న్యాయమైన కోర్కెలన్నిటినీ శాంతియుత పద్ధతులద్వారానే సరిచేసుకోవడానికీ, అనుకూలమైన వాతావరణాన్ని నెలకొల్పడానికీ ఈ నిష్పాక్షిక విచారణ తోడ్పడగలదని భావిస్తున్నాను.

"ఈ సూచనను గురించి ఆలోచించవలసిందిగానూ, పరిస్థితిని మరింత పరిచేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలను తీసుకోవడంలో ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగానూ అన్ని రాజకీయ పార్టీలకూ, ప్రముఖ కేరళ పౌరులకూ నేనిక విజ్ఞప్తి చేస్తున్నాను."

ఐక్ - మాక్ లకు నిరసన

(1వ పేజీ తరువాయి)

పశ్చిమాసియా సమస్య విషయమై శిఖరాగ్ర సమావేశం జరపవలసిన అవసరాన్ని గుర్తిస్తూ ఐక్ జూలై 22 న రాసిన జాబుకి ప్రపంచ ప్రజలంతా హర్షం తెలిపారు. ఇక ఆలస్యం లేకుండా ఆ సమావేశం జరుగుతుందని ఆశించారు.

భద్రతా సమితి అంతకుముందే ఈ సమస్యనుగురించి చర్చలు జరపుతూఉన్నా ఫలితం ఏమీ లేకపోయింది. ఈలోగా పశ్చిమాసియా ప్రపంచాన్ని కంతటికీ నిప్పంటించగల మందు పాతరగా తయారయింది. భారతదేశంతోసహా అయిదు అగ్రరాజ్యాల ప్రభుత్వాధిపతులూ, ఐ.రా.స. ప్రధాన కార్యదర్శీ సమావేశం కావడంద్వారానే ఆ సమస్య పరిష్కారం కాగలదు. నిజంగా శాంతిని కోరితే ఈ విషయాన్ని గుర్తించాలి.

ఈ సమావేశం జరపాలన్న సూచనను బుట్టదాఖలు చేయడానికి ఇప్పుడు ప్రయత్నం జరుగుతూంది. అంగీకరించేందుకు వీల్లేదు.

ఐక్ ఇప్పుడు ఒకడుగు వెనక్కు వేశారు. ఇది ప్రపంచ ప్రజలందరికీ ఆందోళన కలిగించక తప్పదు.

పశ్చిమాసియాపై దురాక్రమణ అంతంకావాలనీ, లెబనాన్, జోర్డాన్ నుండి అమెరికా బ్రిటిష్ సేనలు వైదొలగాలనీ మేము పట్టుబడుతోంది కోరుతున్నాము.

ఈ అత్యవసర సమస్య త్వరగా పరిష్కారంకాకుండా ఏవో నిరర్థక చర్చలతో కాలయాపన చేయాలని అమెరికా చూస్తూంది.

విదేశీ సేనలపై ఆధారపడి జోర్డాన్ రాజు, టర్కీ ప్రభుత్వమూ ఇరాక్‌పై దండయాత్రకు సన్నద్ధమవుతున్నారు.

జోర్డాన్, లెబనాన్‌లలో అమెరికా, బ్రిటిష్ సేనల దురాక్రమణను రద్దుచేయగల చర్యలు తీసుకొనే ఉద్దేశం ఐసెన్‌హోవర్‌కి లేదనేది స్పష్టం.

పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పడం విషయంలో ప్రధానబాధ్యతను వహించవలసిన కేళాలే, ప్రజలను మభ్యపెట్టి కొత్త దురాక్రమణ చర్యలకు సన్నాహాలు జరుపుతున్నారేమో అని ప్రపంచ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఐసెన్‌హోవర్ ప్రత్యేకదూత మర్ఫీ, లెబనాన్ వ్యవహారాల్లో బాగా జోక్యం కల్పించుకొంటూనే ఉన్నారు. అక్కడికి అదనపు అమెరికా సేనలింకా వెళ్తూనే ఉన్నాయి.

శిఖరాగ్రసమావేశం కోసం వచ్చేవారికి రక్షణబందోబస్తు చిక్కులు కలిగించవచ్చునని అమెరికా పత్రికలు రాస్తున్నాయి. ఇలాంటిచిష్టులు అమెరికాప్రభుత్వానికి కలిగించే ఉద్దేశం మాకులేదు. అందుచేతనే జెనీవాలోగాని, వియన్నాలోగాని, పారిస్‌లోగాని సమావేశం జరపడానికి మేము సిద్ధం. మాస్కోలో జరుపుతే మాకు సంతోషం. వచ్చేవారి అందరి రక్షణకూ హామీ యివ్వగలం.

"శిఖరాగ్ర సమావేశం జూలై 28 న జరపడం సాధ్యం కాదను కుంటే, దాని కెప్పుడు జరపాలంటారో సూటిగా, త్వరగా జవాబు చెప్పండి" అని క్రుశ్చేవ్ తన లేఖలో ఐక్‌ని అడిగారు.

లండనులో ప్రస్తుతబాగ్దాద్‌కూటమి ప్రధానుల సమావేశం అరబ్బు దేశాలపై మరొక దుష్టను తయారు చేయడానికే జరుగుతున్నట్లు కనబడుతున్నదని క్రుశ్చేవ్ ఖండించారు.

"అధ్యక్షా, మీరు శాంతిసంధానం కృషిచేయడంలేదు. సంఘర్షణను పెంచుతున్నారు. తద్వారా చాల పెద్ద బాధ్యతను మీ మీద మీరే పెట్టుకుంటున్నారు. ఇదే బాధ్యత బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కూడా తన మీద పెట్టుకొంటున్నారు.

"మాసమస్యలతోసహా శిఖరాగ్ర సమావేశం జరపడం చాల అవసరమని మేము ఇప్పటికీ భావిస్తున్నాము. ఆ సమావేశం ఎక్కడ జరపాలన్న విషయంలో, అది యూరప్‌లో జరగడం మంచిదని ప్రధాని డీగోల్ చేసిన సూచనను మేము బలపరుస్తున్నాము.

"ఈ సమావేశంలో భారత ప్రధాని పాల్గొనడం చాల అవసరమని మేము ఇప్పటికీ భావిస్తున్నాము" అని క్రుశ్చేవ్ మరొకసారి నొక్కిచెప్పారు.

మూడు మాసాల్లో 32 అమెరికా అణ్వాస్త్ర పరీక్షలు

సోవియట్ పరిశోధకసంస్థల వెల్లడి

మాస్కో, జూలై 28

ఏప్రిల్ 28 మొదలుకొని జూలై 26 లోగా అమెరికావారు పసిఫిక్‌లో 32 అణ్వస్త్ర పరీక్షలు జరిపినట్లు సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిశోధక సంస్థలు కనుగొన్నాయని టాస్‌వార్తా సంస్థ ప్రకటించింది.

ఇలా అన్నారు:

ఇప్పుడు జరిగిన ఈ కాల్పులవలన మంత్రివర్గం రాజీనామాచేయవలసిన అవసరమున్నదా? కాని సుస్థిరత విషయంకాని ఉదయించదు. కాని ప్రజలను సమీకరించి, వారిని కదలించగలిగే పక్షంలో, కేరళ మంత్రివర్గం రాజీనామా యివ్వాలని ప్రచారం చేయడానికి కవ్వింపుదారులకు అవకాశం యిచ్చిన వారమవుతాం.

కేరళలో నేడున్న పరిస్థితిపట్ల ట్రేడ్ యూనియన్‌లు ఎలాంటి ఉపేక్షాభావాన్ని వహించారాదని అ. భా. ట్రే. యూ. కాంగ్రెసు హెచ్చరిక చేస్తున్నది. కేరళ ప్రభుత్వానికి అండగా దేశమంతటా ప్రజలను సమీకరించవలసి వుంది.

కాల్పులపై దర్యాప్తు జరపడానికి కేరళప్రభుత్వం ఒక విచారణకమిటీని నియమించిన విషయాన్ని అ. భా. ట్రే. కాంగ్రెసు గుర్తించుతోంది. కాల్పులలో చనిపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాన్ని నిర్ణయించినవిషయమై ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సును రూపొందించినందుకు తమిళనాడు వి. ఎస్. టి. యు. సి. కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

♦ ♦ ♦

ఇటీవల సింహళ భాషాపాలనాచట్టాల్లో చిక్కుల్లో పడ్డ భారతీయులకు మొన్న శనివారం నాడు తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ సానుభూతి తెలిపింది.

పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ విధులు

ఆడిట్ జనరల్ వివరణ

హైదరాబాద్, జూలై 28

ఆంధ్ర శాసనసభా కమిటీ సభ్యుల సమావేశంలో ఆడిటర్ జనరల్, శ్రీ వి. కె. చాందా మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం జయప్రదం కావాలంటే ప్రస్తుత పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ పట్ల ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని అన్నారు.

పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ ఉద్దేశ్యం తప్పులను పట్టుకోవడమే కాదు అవసరమైన సమస్యలను అర్థం చేసుకొని అభివృద్ధికి తగు సూచనలు చేయడం కూడా అవసరమన్నారు.

పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ ఉద్భవించడానికి దారితీసిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిణామం గురించి చెబుతూ పూర్వపు రాజులు చాలా తెలివైనవారనీ, ఒకేసారి పెద్ద పెద్ద మొత్తాలు మంజూరు చేయించుకొని ఆ తర్వాత వారి యిష్టం వచ్చినట్లు చేసేవారనిఅన్నారు. "మనప్రభుత్వం వరకే" అని ప్రతిపక్ష నాయకుడు శ్రీసుందరయ్యగారు అనగానే సమావేశంలో వారంతరు ఒక్కసారి నవ్వారు.

శ్రీ చాందా, కేంద్రంలో పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ ఏ విధంగా పని చేస్తుందో వివరించారు. ఈ కమిటీ వివిధ అధ్యయన గ్రూపులుగా విభజించబడుతుందనీ, విధానాలకు సంబంధించిన విషయాలను మాత్రం దూరంగా ఉంచుతారనీ తెలిపారు.

అంచనాకంటెఖర్చుమించిపోవడం కంటే అంచనాకు ఖర్చు తగ్గిపోవడమే తనకు చాలా ఆందోళన కల్గిస్తోందన్నారు. రక్షణశాఖ పద్దులో ఖర్చు అనుకున్న దానికంటె ముప్పైకోట్లు తగ్గిపోయిందనీ అంటే దీని అర్థం అంతరంగిక భద్రత విషయంలో అవసర మనుకున్న చర్యలను తేలికపరక్షణ శాఖాధికారులు తీసుకోగట్టు తేలుతుందని అన్నారు.

మంజూరు అయిన దానికంటె మించి ఖర్చు జరిగిన విషయాల్లోతగిన అదుపుచేయడానికిచర్యలుతీసుకున్నామని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువ ఖర్చు అయినప్పటి పరిస్థితుల కనుగుణంగా సర్దుబాటు చేసుకోవలసి ఉంటుందన్నారు. పబ్లిక్ ఎక్కౌంట్సుకమిటీ నివేదికలను పార్లమెంటు చర్చకు ప్రవేశపెట్టరాదని అన్నారు.

జీపు కుంభకోణం గురించిన చర్చ అయిదు సంవత్సరాల కాలం కొనసాగిన సంగతి, చివరకు అందుపై చర్యతీసుకోకే అధికారం ప్రభుత్వానికే వదలిన సంగతి శ్రీచాందా చెప్పారు.

శ్రీ సుందరయ్యగారు అడిగిన ప్రశ్నకు జవాబుయిస్తూ స్వల్ప కేటాయింపులు ఖర్చుకాని పరిస్థితుల్లో ట్రెజరీ అటుకంటే వాటిని పరిశీలించి ఒకదాని బదులు మరొక దానికి ఆదబ్బును కేటాయిస్తుందనిఅన్నారు.

భారతదేశ ప్రాచీన సంప్రదాయ సంస్కృతి సంప్రదాయాలు ఆధారంగా పాలనలు దేశాభివృద్ధికి తోడ్పడాలని ప్రణాళికా మంత్రి శ్రీ నందా అన్నారు.

రామలింగేశ్వరస్వామి ధర్మసత్రం నిధి దుర్వ్యయం

హైదరాబాద్, జూలై 27

తెనాలి, ముదికొండ అగ్రహారాల్లోని రామలింగేశ్వర స్వామి ధర్మసత్రం నిధులను ట్రస్టీలు దుర్వినియోగ పరిచారనీ, వారిపైఎందుకుచర్యతీసుకోరాదో తెలియజేయవలసిందనీ అధికారులను ఉత్తర్వులు జారీచేశారు. కేసాదాయాన్ని తనఖాపెట్టడమే గాక ముదికొండ అగ్రహారంలో పేదలైన బ్రాహ్మణులకు ఇళ్ళస్థలాలకు యివ్వవలసిన స్థలాలు యివ్వకుండా అమ్మివేశారనీ ఇందులో నేరారోపణ చేశారు. ట్రస్టీలలో ఒకరు జమా ఖర్చులన్నింటినీ తొక్కిపెట్టి కనపడకుండా చేశారని కూడా నేరారోపణ చేశారు. (వి. వి.)

ఎస్. ఎస్. ఎల్. సి. లో తక్కువ ఉత్తీర్ణత

కర్నూలు, జూలై 28

క్రితం ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలలో కాల తక్కువగుండి ఉత్తీర్ణులవడానికి గల కారణాలను విచారించడానికి ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించినట్లు విద్యామంత్రి శ్రీ ఎస్. కె. సి. పట్టాభిరామారావుగారు ఇక్కడ మహిళా కళాశాల ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించుతూ తెలియజేశారు.

గిత్తపోయినది:

మూడు మూళ్ళలోపు ఎత్తుగల ఎల్లగిత్త తప్పిపోయినది. తేది సంగల మూడు 25-7-58 రాత్రి ఎక్కడో తోలుకొని పోయారు. నిలువు కొమ్ము ఒక అంగుళము చెవి మెలిక. అక్కడక్కడ నలుపుమచ్చల యీ గిత్త జాడ తెలిసిన వారు అప్పజెప్పినవారికితగిన బహుమతి.

కోనేరు సుందరరామయ్య

నోపాల, కణుమూరు పోస్టు, కృష్ణాజిల్లా.

ప్రెసిడెంటు

ఫౌంటెన్ కలము



అన్నిచోట్ల దొరకును

43

కేరళ ప్రభుత్వ విధానాలను బలపరచేవారిపై కాంగ్రెసు, ప్ర. సో. పార్టీనాయకులకుట్ర

—శ్రీ డాంగే హెచ్చరిక

బొంబాయి, జూలై 28

కేరళ ప్రభుత్వ విధానాలను బలపరుస్తున్న రాజకీయ నాయకులను, రైతులను, కార్మిక సంఘాలను అప్రతిష్ట పాల్జేసి, వారిపై దౌర్జన్య చర్యలు జరపడానికి కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, ఆర్. యస్. పి. నాయకత్వాలు కుట్రలు జరపుతున్నాయని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఎ. డాంగే తీవ్రంగా విమర్శించారు.

కొంతమంది కార్మికులు, విద్యార్థులు తమ శత్రువులు పన్నిన వలలో పడ్డారని కూడా శ్రీ డాంగే పేర్కొన్నారు.

క్విలన్‌వద్ద కేరళ ప్రభుత్వం పోలీసు కాల్పులు జరుపవలసి వచ్చినందుకు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు తన విచారాన్ని తెలుపుతున్నదని శ్రీ డాంగే అన్నారు.

ఆయన తన ప్రకటనలో యింకా ఇలా అన్నారు:

గత 16 మాసాలుగా పోలీసు బలప్రయోగాన్ని ఉపయోగించకుండానే కేరళలోని కమ్యూనిస్టు మంత్రివర్గం పరిపాలన సాగించి, పీడిత ప్రజలకు అనేక సౌకర్యాలను కలిగించిన విషయాన్ని అ. భా. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు గుర్తించుతోంది.

గతంలో పరిపాలన సాగించిన కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు మంత్రివర్గాలు ప్రజలకు మేలుచేయడంలో విఫలమైనాయి. ఇప్పుడు కమ్యూనిస్టు మంత్రివర్గం తగినంతగా విజయాన్ని సాధించడం కేరళలోని కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, ఆర్. యస్. పి. నాయకులకు కోపం కలిగించింది. అందువలన ప్రభుత్వ విధానాలను బలపరుస్తున్న రాజకీయ నాయకులను, కార్మిక సంఘాలను, రైతులను అప్రతిష్టపాల్జేసి, వారిపై దౌర్జన్యచర్యలను జరపడానికి వారు చాలకాలంగా కుట్రలను పన్నుతున్నారు. తమ శత్రువులు పన్నిన వలలో కొంతమంది కార్మికులు, విద్యార్థులు పడి ఆత్మ విశ్వాసరహితమైన కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు నాయకత్వాలను అనుసరించుతున్నారు. ఆ రాష్ట్రంలో శాంతియుతంగా అభివృద్ధిని సాధించేందుకుగాను దౌర్జన్య చర్యలను ప్రేరేపించుతున్నవారిని ప్రజలుండి వేరుపరచడానికి కేరళలోని కార్మికులంతా, వారితోపాటు విద్యార్థులు, ప్రజాతంత్ర భావాలుగల తదితరులూ కృషి చేయాలని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తోంది.

కవ్వించేవారికి వ్యతిరేకంగా కార్మికులను సంఘటిత పరచడంలో చొరవతీసుకొని పనిచేయాలని కార్మిక సంఘాలన్నింటికీ అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తోంది. అలా చేసినప్పుడే ప్రజాప్రభుత్వానికి సుస్థిరత ఏర్పడి, అది ప్రజా సామాన్యానికి నిర్మాణయుతంగా మేలుచేయగలుగుతుంది.

ఆయన తన ప్రకటనలో యింకా పేర్కొంది.

నిప్పుతో చెలగాటమాడుతున్నారు

కేరళ ప్రభుత్వ విధానాలను బలపరుస్తున్న రాజకీయ నాయకులను, కార్మిక సంఘాలను, రైతులను అప్రతిష్టపాల్జేసి, వారిపై దౌర్జన్యచర్యలు జరపడానికి కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, ఆర్. యస్. పి. నాయకులు కుట్రలు జరపుతున్నారని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు గుర్తించుతోంది. ఇలా చేయడం నిప్పుతో చెలగాటమాడడమే అవుతుంది. ఈ కుట్రలు జరపడం ఆపివేయాలని కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు నాయకులకు మేము హెచ్చరిస్తున్నాం.

కేరళ ప్రభుత్వ విధానాలను బలపరుస్తున్న రాజకీయ నాయకులను, కార్మిక సంఘాలను, రైతులను అప్రతిష్టపాల్జేసి, వారిపై దౌర్జన్యచర్యలు జరపడానికి కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు నాయకులు కుట్రలు పన్నుతున్నారని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తోంది. అలా చేసినప్పుడే ప్రజాప్రభుత్వానికి సుస్థిరత ఏర్పడి, అది ప్రజా సామాన్యానికి నిర్మాణయుతంగా మేలుచేయగలుగుతుంది.

ఆయన తన ప్రకటనలో యింకా పేర్కొంది.

చీకటిలో మీ సహవాసి

ఎస్ట్రెలా

బ్యాటరీలు

మీ బేటరీ లైటు

సమ్మతముగా వెలుగుటకు ఎల్లప్పుడూ ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి అది చాలాకాలము వరకు ఎక్కువ ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.

ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్

బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

సంపాదకవర్గం: కొటారు రామచంద్రయ్య (అధ్యక్షులు); కాళ్రాయప్ప కాళగోపాలరావు, పేరూరి బాలకృష్ణమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్: నిడుదవోలు వెంకట రావు తరఫున కాళ్రాయప్ప కాళగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ - 2.